మత్తు పదార్థాల పట్టివేత

- ఆకస్మిక దాడుల్లో బయటపడ్డ మత్తు పదార్థాలు
- నాంపల్లి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ వర్మ



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నగరం లోనిమోడల్ హౌస్, పంజాగుట్ట, అల్లూరి సెంటర్ ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సహాయ కమీషనర్, హైదరాబాద్ అనిల్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ దాడులు చేపట్టినట్లు నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ వర్మ తెలిపారు. హైదరాబాదుకు చెందిన డైరెక్టర్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి ముషరఫ్ అలీ ఫరూఖీ ఆదేశాల మేరకు జరిపిన దాడుల్లో సుమారు 3.50 లక్షల విలువ చేసే పలు రకాలు మత్తు పదార్థాలు పట్టుకున్నామని తెలిపారు. ఎల్ ఎస్‌ఓ బ్లాట్స్ 104,50 గ్రాముల ఎండిఎంఏ, 27ఈసీ ఎస్ పిల్స్,50వేల నగదు, 3 చరవాణీలు, ఒక ద్విచక్రవాహనం సీజ్ చేశామని చెప్పారు. ఈ దాడుల్లో పట్టుబడిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించామని వెల్లడించారు.ఈ దాడుల్లో ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌లు జె.రవి, నిజాముద్దీన్ సిబ్బంది పాల్గొన్నారు.

నాంపల్లి రైల్వే స్టేషన్‌లో తనిఖీలు

- మొబైల్ ఫింగర్ ప్రింట్ డివైజర్ ద్వారా నేరస్తుల గుర్తింపు: ఇన్‌స్పెక్టర్ ఏ.శ్రీనివాస్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నాంపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల భద్రత కోసం పటిష్ట బందోబస్తు చర్యలు చేప ట్టామని నాంపల్లి రైల్వే పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏ శ్రీనివాస్ తెలిపారు. గవర్నమెంట్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (జీ ఆర్ పి) ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నాంపల్లి రైల్వే స్టేషన్ లో మొబైల్ ఫింగర్ ప్రింట్ డివై జర్ తో అనుమానిత ప్రయాణికులను తని ఖీ చేస్తున్నా మ న్నా రు. ఈ మిషన్ ద్వారా నేరాలు చేసిన నేరస్తు లను పట్టు కో వడం సులువు అవు తుంద న్నారు. ప్రయాణికుల భద్రత కోసం ఎప్పటికప్పుడు రైల్వే ప్లాట్ ఫాం ల వద్ద రైల్వే పోలీ సులు తనిఖీలు చేపడు తున్నారన్నారు ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా పనిచేస్తు న్నామన్నారు. రైళ్లలో ప్రయాణించే ప్రయాణికులు రైల్వే పోలీసులకు సహకరించాలని సూచించారు.

రేవంత్ చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు







నవతెలంగాణ-అంబర్‌పేట

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అమెరికాలో ఉండి రైతులకు మూడు గంటల కరెం టు ఇస్తే చాలని, రైతులకు ఇస్తున్న 24 గంటల కరెంటుపై,రైతులను అవమానపరిచే విధంగా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పాల్గొని కోరంటి చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు వ్యతి రేకంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కార్పొరే టర్ విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడు తూ పలు దఫాలుగా రైతు రుణమాఫీ చేస్తూ అనేక కార్యక్రమాలతో రైతులకు అండగా ప్రభు త్వం నిలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు,అంబర్ పేట డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, డాక్టర్ శిరీష యాదవ్, డాక్టర్ ఓం ప్రకాష్ యాదవ్, పులీజల గెలవయ్య, ఆర్ కే.బాబు, సతీశ్ బాబ్లీ,పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదు - ఎడ్ల.సుధాకర్‌రెడ్డి

రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతులపై చేసిన వ్యాఖ్యలు సరికాదని, వెంటనే రైతులకు, ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ అంబర్‌పేట ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం నెంబర్. 6, ఎక్స్ రోడ్‌లో ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.ఎడ్ల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు 24 గంటల కరెంటు తెలంగాణ ప్రభుత్వం ఇస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం మూడు గంటలు కరెంటు ఇస్తే చాలు అని అనడం రైతు వ్యతిరేకి మాటలేనని, దివాలా తీసిన పార్టీకి ఎంపీ రేవంత్‌ను టీపీసీసీగా నియమించారన్నారు. మాజీ కార్పొరేటర్ పులి జగన్, విజితా రెడ్డి, మురళీకృష్ణ నాగేష్ గౌడ్, జీవన్ గౌడ్,బీవి రమణ, జనార్దన్, నాగరాజు గౌడ్, చందర్ చారి, మహేష్ గంగపుత్ర, జెడి రాహుల్, దిలీప్ కుమార్, వెంకటమ్మ, అండలు, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రైతులకు తెలంగాణ రాష్ట్రంలో మూడు గంటలు ఉచిత కరెంటు ఇస్తే సరిపోతుందని, తెలంగాణ ప్రభుత్వం అనవసరంగా 24 గంటలు కరెంటు ఇస్తుందని, రైతులను కించపరుస్తూ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిచేసిన వ్యాఖ్యాలకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో, రాష్ట్ర వ్యాప్తంగా రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేయాల న్నారు. అందులో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో యూసఫ్ గూడ బస్తీ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మనుదహనంచేశారు. కార్పొరేటర్‌లు రాజ్‌కుమార్ పటేల్,సి.ఎస్.రెడ్డి, దేదీప్యరావ్, అన్ని డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. జూబ్లీహిల్స్, మధుర నగర్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'3 గంటలు కరెంటు ఇస్తామనడం సిగ్గుచేటు'

భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 3 గంటలు మాత్రమే కరెం టు ఇస్తామనడం సిగ్గుచేటని భారత లోక్‌దళ్‌పార్టీ రాష్ట్ర అధ్య క్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో విమ ర్శించారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు సరఫరాపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఒక ఎకరానికి నీళ్లు కా వాలంటే ఒక గంట కరెంటు చాలని, అదే విధంగా మూడు ఎకరా లకు మూడు గంటల కరెంటు సరిపోతుందని మాట్లాడడం శోచనీ యమన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై తెలంగాణ ప్రజలు, రైతులు భగ్గుమంటు న్నారన్నారు.వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసేలా కాంగ్రెస్ నిర్ణయాలు ఉన్నాయని ఆయన మండిపడ్డారు.

రైతులకు ఉచిత విద్యుత్ రద్దు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర

-తెలంగాణ ఉద్యమ నేత ఆర్వి మహేందర్ కుమార్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్ ను రద్దు చేయాలన్న కాంగ్రెస్ పార్టీ దుష్ట ఆలోచనను ప్రజలు గుర్తించి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి బంగాళాఖాతంలో కలిపేయాలని తెలంగాణ ఉద్యమ నేత, గోషామహల్ నియోజకవర్గం సీనియర్ బీఆర్ఎస్ నాయకులు ఆర్.వి.మహేందర్ కుమార్ పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బుధవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో విద్యుత్ సౌధా ఎదుట చేపట్టిన ధర్నా కార్యక్రమానికి ఆర్వీ మహేందర్ కుమార్ ఆధ్వర్యంలో గోషామహల్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ, ఉచిత విద్యుత్ రద్దు చేయాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్‌కి తగదన్నారు

రేవంత్ రెడ్డి రైతులందరికీ క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు 3గంటల కరెంటు సరిపోదని తెలంగాణ యావత్తు రైతాంగ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడమేనని రాష్ట్ర చైర్మెన్ గజ్జెల కాంతం అన్నారు. సీతక్కను తెలంగాణకు ముఖ్యమంత్రిని చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పి దళిత గిరిజన ఆదివాసీలను ప్రలోభ పెట్టడం కాదని, సోనియా, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో చెప్పించాలని, అంతేగాని ప్రజలను మభ్య పెట్టాలని చూడడం సరికాదు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మెన్ గజ్జెల కాంతం గారి తో పాటుగా జాతీయ ప్రైయివేటు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గంధం రాములు, జె.ఎ.సి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి, సురేందర్ సన్ని, సంజీవ్ నాయక్, జగన్నాథం, ప్రవీణ్, దండుగుల రామకృష్ణ, సునీల్ కుమార్, రవీందర్, సముద్రాల ప్రశాంత్, మోహన్ నాయక్‌లు పాల్గొన్నారు.



స్వచ్ఛందంగా విద్యా సంస్థలు బంద్

- విద్యా సంస్థల బంద్ విజయవంతం
- బంద్ పాటించని సెయింట్ పాల్స్ స్కూల్ యాజమాన్యం'
- విద్యార్థి, యువజన సంఘాల నేతలు అరెస్ట్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

బుధవారం తలపెట్టిన రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల (పాఠశాలలు, కళాశాలలు) బంద్ విజయవంతం అయిందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్), అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నేతలు తెలిపారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని అన్ని విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించగా హైదర్‌గూడలోని సెయింట్ పాల్స్ స్కూల్ మాత్రం తరగతులను నిర్వహించిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ముందు విద్యార్థి, యువజన సంఘాలు ధర్నా నిర్వహించగా, నారాయణగూడ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెరకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేస్తున్నామని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సం స్థలను అభివృద్ధి చేస్తున్నామని పాల కులు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు స్పందించి, ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు, ఎంఈఓ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, పూర్తి స్థాయిలో పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు, జూనియర్ కళాశాలలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఏఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చైతన్య యాదవ్, కార్యదర్శి గ్యార నరేష్, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా నేతలు మాజీద్, హరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నేతలు కళ్యాణ్, శివ, సందీప్, పాల్గొన్నారు.

మాణికేశ్వర్‌నగర్‌లో ఆస్పత్రి నిర్మించకపోతే ఉద్యమం చేస్తాం

- కాంగ్రెస్ నాయకులు నోముల ప్రకాష్‌రావు



నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్ మాణికేశ్వర్‌నగర్‌లో ఆసుపత్రి కోసం బస్తీవాసులు నిరాహార దీక్షలు చేస్తున్నారు. బుధవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు నోముల ప్రకాష్‌రావు వారిని కలిసి దీక్షకు సంఘీభావం తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆసుపత్రి కావాలన్నా స్థానిక ప్రజల న్యాయమైన సమ స్యను పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం, ప్రజల ఆరోగ్యంపై వారికున్న స్పష్టత ఏ పాటిదో తెలియకనే తెలుస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వ ఆస్పత్రుల పరిస్థితి అధ్వానంగా ఉందని, స్థానిక ఎమ్మెల్యే మాటలకి చేతలకి పొంతన లేకుండా పోతుందని ఆయన విమర్శించారు. ఉద్యమాల గడ్డగా పేరుగాంచిన మానికేశ్వర్ నగర్ లో ప్రజల జీవన స్థితిగతులు దయనీయంగా ఉన్నాయని ఆయ న ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మాణికేశ్వర్ నగర్ లో ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తానని ప్రభుత్వానికి హెచ్చరించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాణికేశ్వర్ నగర్ లో ఆసుపత్రి నిర్మించాలని లేనిపక్షంలో స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని నోముల ప్రకాష్ రావు హెచ్చరించారు. శీను, నరసింహ, లాజరస్, లింగయ్య సురేష్ లాల్, ప్రవీణ్ లాల్, అభిషేక్, మహమ్మద్ నజీర్, శివ,సందీప్, రవికుమార్, తార్నాక డివిజన్ బ్రహ్మాజీ, పాల్, ప్రశాంత్, పాల్గొన్నారు.

బోనాల ఏర్పాట్లపై కార్పొరేటర్ సమీక్ష



- జీహెచ్ఎంసీ శానిటేషన్ ఉద్యోగుల సమావేశంలో పాల్గొన్న గన్ ఫౌండ్రి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్.సురేఖ ఓం ప్రకాష్

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

గన్ ఫౌండ్రి డివిజన్‌లో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్ తెలిపారు. బుధవారం డివిజన్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ శానిటేషన్ ఉద్యో గులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ మాట్లాడుతూ బోనాల పండుగ నేపథ్యంలో దేవాలయాల వద్ద పారిశుధ్యంతో భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాలని సూచించారు. ఆది, సోమవారం బోనాలు. ఫలహార బండ్లు ఊరేగింపు ఉం టుందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉద్యోగులు పని చేయాలని సూచించారు. రోడ్లపై ఎలాంటి చెత్త పేరుకుపోకుండా చూడాలని సూపర్‌వైజర్ రమేష్‌కు సూచించారు.ఈ సమావేశంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్. జీహెచ్ఎంసీ శానిటేషన్ సూపర్వైజర్ రమేష్, జగత్, నగర బిజెపి కార్యాలయ సెక్రెటరీ వివేకానంద ఓబీసీ సెల్ జిల్లా సెక్రెటరీ నాగేశ్వరరావు జీహెచ్ఎంసీ ఎస్ఎఫ్ఏలు,బస్తీ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యాలను వక్రీకరించారు

- మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-ముషీరాబాద్ :

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విద్యుత్తుపై మా ట్లాడిన వ్యాఖ్యాలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించి ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ ఎం.అంజన్ కుమార్ యాదవ్ ఆరోపిం చారు. బుధవారం ముషీరాబాద్ కాంగ్రెస్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ముషీరాబాద్ లోని ఆయేషా ఫంక్షన్ హాల్లో ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు పెండం శ్రీనివాస యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ రైతుల పక్షపాతి అని, రైతుల సంక్షేమానికి తమ పార్టీ అధినేత పోరాడుతుంటే బీఆర్ఎస్ నాయకులు తమ రాజకీయ లబ్ధికోసం రేవంత్‌రెడ్డి తప్పుడు విమర్శలు చేస్తూ రాజకీయ డ్రామాలు అడుతున్నారని అన్నారు. ప్రజలు బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీల మాటలు నమ్మవద్దని సూచించారు. అతిథులను పెండం శ్రీనివాస్ యాదవ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు ఆర్‌ఎల్ రమేష్, పట్నం నాగభూషణం గౌడ్, జనిగే శ్రీనివాస్ యాదవ్, చారి, వెంకట్, లింగంగుప్తా, గౌస్, వెంకటేష్ పాల్గొన్నారు.

బీసీలకు ముఖ్యమంత్రి ఎస్సీ ఎస్టీలకు ఉపముఖ్యమంత్రి పదవులు ప్రకటించాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ



నవతెలంగాణ-అడిక్ మెట్

రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీసీలకు ముఖ్యమంత్రి-ఎస్సీ, ఎస్టీలకు ఉపముఖ్యమంత్రి పదవులు ప్రకటించాలని, అటువంటి పార్టీలకే తన ఉంటుందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అన్నారు. బుధవారం విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ నాయకులు సమావేశానికి హాజరైన ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ ప్రధాన అంశమైన సోషలిజం సెక్యులరిజం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ బిజెపి రెండు పార్టీలు ఓకే అగ్రకులదిపత్యంలో ఉన్న సమయంలో సోషలిజాన్ని పాతాళానికి తొక్కి వేశారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు పి. సుధాకర్ ముదిరాజ్, నాగుల శ్రీనివాస్ యాదవ్, జిల్లపల్లి అంజి, పగిళ్ల సతీష్, మోడీ రాందేవ్, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-అంబర్‌పేట

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని బుధవారం రాష్ట్ర వ్యాప్తబంద్‌లో భాగంగా మినిస్టర్ క్వార్ట ర్స్ ముట్టడి చేసిన వామపక్ష విద్యార్థి సంఘం నాయకులను, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో విద్యార్థి సంఘాల నాయకుల అరెస్టులను భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. ఖమ్మం జిల్లా కేంద్రంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం బంద్ పాటించకపోవడం కాకుండా గుండాలతో దాడి చేయిం చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ లు పేర్కొన్నారు. చట్ట విరుద్ధంగా నడుస్తున్న ఖమ్మం లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో గుర్తింపు లేని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం బంద్‌కు సహకరించాలని విద్యార్థి సంఘాల నాయకులు అడుగుతున్న సందర్భంలో యాజమాన్యం గుండాలతో దాడి చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ పరిష్కరించాలని మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్టడించిన సందర్భంగా పోలీసులు అరెస్టు చేసిన వామపక్ష విద్యార్థి నాయకులను వెంటనే విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కార్మికులకు పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలి





- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్, భూపాల్
- కొనసాగుతున్న సీఐటీయూ జీపుజాత

నవతెలంగాణ-బాలానగర్/బేగంపేట

కార్మికులకు కనీస వేతనాలను వెంటనే సవరించాలని, వారికి పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్, భూపాల్‌లు అన్నారు. కార్మికుల సమస్యలను తెలుసుకోవాలని జీపుజాతాను సీఐటీయు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ జాతా బుధ వారం బాలానగర్ పారిశ్రామిక ప్రాంతానికి బుధవారం చేరుకుంది. ఈ జీపుజాతా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోని 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ లో కార్మికులకు కనీస వేతనాలను వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులను కట్టు బానిసలుగా చూస్తూ కార్మిక చట్టాలను పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో సీఐటీయు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎ. అశోక్, జిల్లా సహా య కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, ఎంటీఏఆర్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, రమణ, శంకర్ రెడ్డి, అమిత్ కేపసిటర్ కార్యదర్శి బి.మల్లేష్ ,లక్ష్మీ, వనిత, సబిత, జగన్, సుగుణ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

సనత్‌నగర్ క్లస్టర్‌లో

సీఐటీయూ జీపుజాతా సనత్‌నగర్ క్లస్టర్‌లో కూడా పర్యటించింది. ఈ మేరకు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ భూపాల్, మల్లికార్జున, రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేష్‌లు సనత్ నగర్ క్లస్టర్ లోని లోహియా అగ్రోటెక్ ప్రయివేటు లిమిటెడ్‌లోని స్టాఫ్ అండ్ వర్కర్స్‌తోనూ, నాట్కో కార్మికులతోనూ కలిసి మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు సోమన్న, సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు కే అజయ్ బాబు, నగర సీనియర్ నాయకులు సి హెచ్ చంద్రశేఖర్, స్థానిక నాయకులు శ్రీధర్ రెడ్డి, వినోద్, రాకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నిరసనకు మద్దతు



నవతెలంగాణ-ఓయూ

నిజాం కాలేజ్‌లో 5ఏండ్ల ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ కోర్సును పునరుద్ధరించా లని అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఎదుట విద్యా ర్థులు గత రెండు రోజుల నుండి నిరసన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మాజీ ఐఎఎస్ ఆకునూరి మురళి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్‌లు సంఘీభావం ప్రకటించారు. అనం తరం వారు మాట్లాడుతూ విద్యార్థుల న్యాయమైన డిమా ండ్‌ను యూనివర్సిటీ అధికారులు తీర్చాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతం



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈ నెల 12వ తేదీన బంద్ పిలుపులో భాగంగా బుధవారం ఓయూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వ ర్యంలో ఎంఎంఎస్ ఇంటర్ కాలేజీ, జమియా ఉస్మానియా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బంద్ నిర్వహిం చారు.తెలంగాణ రాష్ట్రంలో కేజీ టు పీజీ ఉచిత విద్య అందించాలని,పెండింగ్‌లో ఉన్న రూ.5,100 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్స్ తక్షణమే విడుదల చేయాలని, సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని, విద్యా రంగంలో ఖాళీగా ఉన్న 25 వేల ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. పలు సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయ వంతమయ్యిందన్నారు.ఈ కార్యక్రమంలో ఓయూ వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ- ఏఐఎస్ఎఫ్-పీడీఎస్‌యూ(వి) నాయకులు ఓయూ కార్యదర్శి రవి నాయక్, ప్రెసిడెంట్ ఆంజనేయులు, రామాటేంకి శ్రీను, కృష్ణ, అజయ్, శ్రీనాద్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఓయూ కార్యదర్శి సత్య, ఉదయ్, లెనిన్. పీడీఎస్‌యు అధ్యక్షులు సుమంత్, పాషా, పీడీఎస్‌యు, ఓయూ కన్వీనర్ అఖిల్, దిలీప్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

బీసీల డిమాండ్‌లు నెరవేరాలి

నవతెలంగాణ-అడిక్‌మెట్



అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ రాజ్ కుమార్ అన్నారు. బుధవారం మైసిగండి మైసమ్మ దేవాలయాన్ని సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులలు ప్రతి ఒక్కరిపై ఉండాలని బీసీల న్యాయమైన డిమాండ్ లు నెరవేర్చాలని కోరారు. నాయకులు నంద గోపాల్, భూపేష్ సాగర్, రాము, నరేష్ ,నరేందర్, బాలిరెడ్డి, హాజరయ్యారు

సమస్యలు పరిష్కరించండి

- మంత్రి కేటీఆర్‌కు మర్రి రాజశేఖర్‌రెడ్డి విజ్ఞప్తి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓల్డ్ బోయినపల్లి డివిజన్ సెంటర్ పాయింట్ బ్రిడ్జి న్యూ బోయినపల్లి నుంచి ఆర్‌ఆర్‌నగర్ ప్రాగా టూల్స్ ఓపెన్ ల్యాండ్ దాదాపుగా 2.5 కిలో మీటర్ వర్షం నీటి కాల్వ నిర్మాణం కావడంతో దాదాపుగా 12 కాలనీలు ముంపునకు గురవుతున్నాయనే సమస్యను బీఆర్ఎస్ కంటోన్మెంట్ అసెంబ్లీ, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలం కావడంతో భారీ వర్షాలకు ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌లోని 12 కాలనీలు వరద ముంపునకు గురవుతాయని తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అనుకుని ఉన్న కంటోన్మెంట్ నియోజకవర్గంలో నాలా అవుట్ లైట్ పాయింట్ అయిన సెంటర్ పాయింట్ బ్రిడ్జి నుంచి వరద నీరు వెళ్లడానికి వరద కాలువలు లేకపోవటం వల్ల కూకట్‌పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ వరద ముంపునకు గురి అవుతుందని తెలిపారు. వరద ముంపును నివారించటానికి వరద కాల్వ నిర్మాణం చేపట్టాలని కోరారు. సెంటర్ పాయింట్ బ్రిడ్జి నుంచి న్యూ బోయినపల్లి నుంచి ఆలీ కాంప్లెక్సు ఓల్డ్ బోయిన్‌పల్లి వరకు దాదాపు 2.5 కిలో మీటర్ల పొడవున వర్షం నీటి కాల్వ నిర్మాణం చేపట్టాలనీ, ఈ పనులకు దాదాపుగా రూ.30 కోట్లు ప్రత్యేక నిధులు ఎస్ఎన్‌డీపీ ఫండ్స్ నుంచి మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేటీఆర్ వెంటనే రూ.కోట్లను మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చినట్లు మర్రి తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో రైతులకు సీఎం కేసీఆర్ అండగా నిలిస్తే.. కాంగ్రెస్ రైతుల పొట్టకొట్టేందుకు చూస్తుందన్నారు. ఉచిత విద్యుత్‌పై ఎంపీ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదన్నారు. చంద్రబాబు నాయుడు శిష్యుడు రేవంత్ రెడ్డి ఉచిత కరెంట్ వద్దనడం సరికాదన్నారు. దేశానికి అన్నంపెట్టే అన్నదాతలు అంటే కాంగ్రెస్‌కు మొదటి నుంచి కండ్ల మంటే అన్నారు. ఇలాంటి కాంగ్రెస్ తెలంగాణకు అవసరమా..? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే సాయన్న కుమార్తెలు లాస్యానందిత, నివేదిత, శ్రీ గణేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ టి.ఎన్.శ్రీనివాస్, మాజీ బోర్డు సభ్యులు భాగ్యశ్రీ శ్యామ్‌కుమార్, పాండు యాదవ్, నళిని కిరణ్, తేజ్‌పాల్, సరిత, సంతోష్, శ్రీకాంత్, సురేష్, సోమయ్య, సుజిత్, పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాల్టీ పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామంలో వీర్కో ఫౌండేషన్ సిఎస్ఆర్ నిధుల ద్వారా రూ.1 కోటితో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని విర్కో సీఈఓ ప్రవీణ , స్థానిక కౌన్సిలర్ అరుణ నాగరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు మేలు కలిగేలా ప్రయివేటు రంగ సంస్థ సీఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను అందుబాటులోకి తీసుకురావడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆంజనేయులు, జడ్పీ మాజీ వైస్ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు నాగరాజు, అశోక్, నరసింహ, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, హెచ్ఆర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

మేడ్చల్‌లో ఎస్ఎఫ్ఐ బంద్ విజయవంతం



నవతెలంగాణ- మేడ్చల్

ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని మండల కార్యదర్శి కిరణ్ అన్నారు. విద్యాసంస్థల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల విద్యా శాఖ అధికారి శ్రీధర్‌కు వినతి పత్రం అందజేశారు. మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేట్, కార్పొరేట్, ఇంటర్మీడియట్ కళాశాలలను బంద్ చేయించడం జరిగిందని తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేజీ టు పీజీ ఉచిత విద్య అందించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న రూ.5,100 కోట్ల స్కాలర్‌షిప్ తక్షణమే విడుదల చేసి సంక్షేమ హాస్టళ్ళలో చదువు కునే విద్యార్థులకు మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కోరారు. ఆదిల్, పవన్, ప్రసాద్,సందీప్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

- హైదరాబాద్ జిల్లా ఎస్ఎఫ్ఐ, ఇతర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ
- మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో కలిసి నిరసన



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యారంగ సమస్యల పరిష్కారానికి వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐడీఎస్‌వో, ఏఐఎస్‌బీ, ఏఐపీఎస్‌యూ, ఏఐఎఫ్‌డీఎస్, పీడీఎస్‌యూ(వీ) హైదరాబాద్ జిల్లా కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. జిల్లాలోని అన్ని ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు ముందుగానే సెలవులు ప్రకటించాయి. హైదరాబాద్ జిల్లాలో 1800కుపైగా ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలు, 318కు పైగా కళాశాలలు బుధవారం తెరుచుకోలేదు. కొన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ విద్యాసంస్థలను విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు మూసివేయించి బంద్ పాటించారు. మరికొన్ని మాత్రం పోలీస్ పహారాలో నడిచాయి. పాఠశాలలు, కళాశాలలు, ఇతర అన్ని విద్యాసంస్థలు బంద్ పాటించాయి.

హైదరాబాద్ నగరంలో విచ్చలవిడిగా ప్రయివేట్ స్కూళ్లు, ఇంటర్ కాలేజీ యాజమాన్యాలు తల్లిదండ్రుల దగ్గర ఫీజులు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నాయని, దీనికి అడ్డుకట్ట వేస్తూ.. ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని విద్యాసంస్థల బంద్ చేపట్టారు. అలాగే మన ఊరు-మనబడి కింద అన్ని పాఠశాలలు చేర్చడంతోపాటు సర్కారు బడుల్లో బుక్స్, యూనిఫాంలు అందించాలని, పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు స్కావెంజర్స్ నియమించాలనే పలు డిమాండ్లతో బంద్ నిర్వహించారు. నగరంలోని కాచిగూడ, విద్యానగర్, నారాయణగూడ, హిమాయత్‌నగర్, ఎస్ఆర్‌నగర్, ఖైరతాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐఎస్‌బీ, ఏఐడీఎస్‌వో, ఇతర వామపక్ష విద్యార్థి సంఘాలు సంయుక్తంగా బంద్‌లో పాల్గొన్నాయి. ఇక ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్, ఆశోక్ రెడ్డి, పీడీఎస్‌యూ అనిల్, ప్రవీణ్, పీడీఎస్‌యూ శ్యామ్, స్టాలిన్, శివ, తిరుపతి, శ్రీరామ్, దీపాక్, అరుణ్, క్రాంతి, శ్రీమాన్, ప్రశాంత్, ఇతర విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులతో కలిసి వివేకానంద డిగ్రీ కాలేజీ నుంచి విద్యానగర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. బంద్ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్పొరేట్ విద్యావ్యాపారుల అనుకూల వైఖరి విడనాడకుంటే ఐక్యపోరాటాలు ద్వారా గట్టిగా బుద్ధిచెబుతామని హెచ్చరించారు.

మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో..

ఎస్ఎఫ్ఐ, వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా రాష్ట్ర, జిల్లావ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికి బుధవారం జిల్లా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ప్రయివేట్ కార్పొరేట్, ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలు బంద్ సక్సెస్ అయ్యింది మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో దాదాపు 1750కుపైగా ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలు, 200కు పైగా కళాశాలలు తెరుచుకోలేదు. జిల్లాలో విద్యాసంస్థల బంద్‌కు సహకరించిన ప్రయివేట్, కార్పొరేట్, ఇంటర్నే షనల్ విద్యాసంస్థల యజమానులకు, ప్రభుత్వ పాఠశాల, కళాశాల అధికారులకు, విద్యార్థులకు, ఎస్ఎఫ్ఐ, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులకు జిల్లా కమిటీ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. బంద్‌లో ఎస్ఎఫ్ఐ కాప్రా మండల కార్యదర్శి తీగల అరుణ్, ఉపాధ్యక్షుడు వి.సాయి, ఎస్ఎఫ్ఐ నాయకులు భాస్కర్, సాయికిరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. బంద్ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేట్, ప్రయివేట్ ఫీజులు దందా కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రులు ఉపసంఘం, తిరుపతిరావు కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయకపోవడం చూస్తే.. సర్కారు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవరిస్తున్నట్టు ఉందని తెలిపారు. విద్యాసంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా యూనిఫామ్ ఇవ్వలేదని, కోన్ని టైటిల్స్ పాఠ్యపుస్తకాలు పంపలేదన్నారు. చదువులు చెప్పే టీచర్లు లేరు, పారిశుధ్య కార్మికులు లేరు, అనేక సమస్యలతో విద్యా సంవత్సరం ప్రారంభమైన నిర్దిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదని మండిపడ్డారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం హామీ అందని ద్రాక్షగా మారింది. రాష్ట్రంలో భారీ సంఖ్యలో టీచర్, లెక్చరర్స్ ఖాళీలు ఉన్నాయి. వాటి భర్తీ చేయడం లేదని, ఒక్క డీఎస్సీ ఇప్పటి వరకు వేయలేదని గుర్తుచేశారు. ఈ సమస్యలను పరిష్కా రం చేయాలని డిమాండ్ చేస్తూ.. రాష్ట్ర, జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేసినట్టు తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

దివాలా తీసిన పార్టీకి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి

- మంత్రి మల్లారెడ్డి
- ఎంపీ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-మేడ్చల్

రైతులకు మూడు గంటలు కరెంటు ఇస్తే సరిపోతుందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎంపీ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి మల్లారెడ్డి మండి పడ్డారు.బుధవారం మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తుంటే రేవంత్ రెడ్డి కేవలం 3 గంటలు కరెంటు ఇస్తే చాలని ఎలా అంటారని ప్రశ్నించారు.. ఒక దివాలా తీసిన పార్టీకి రేవంత్ రెడ్డి అధ్యక్షుడిగా ఉన్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ఒక బ్లాక్ మెయిలర్ అని, ఫండ్ కలెక్షన్ కోసం అమెరికా వెళ్లారని ఆరోపించారు. కాంగ్రెస్ లోని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బట్టి విక్రమార్కలే రేవంత్ రెడ్డి వ్యవహార శైలిని విమర్శిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ రైతుల వ్యతిరేకుల పార్టీని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి,జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నారెడ్డి నందా రెడ్డి,గ్రంధాలయ చైర్మెన్ దర్గ దయాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్,మున్సిపల్ చైర్ పర్సన్ లు మర్రి దీపిక నర్సింహ రెడ్డి,మద్దుల లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్,వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, మండల అధ్యక్షుడు దయనంద్ యాదవ్,యూత్ అధ్యక్షుడు హరత్ రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచ్ లు,ఎంపీటీసీ లు, పీఏసీఎస్ చైర్మెన్‌లు, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫతేనగర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని సమతానగర్ లో రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తును బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు కావలసిన తాగునీరు, రోడ్లు నిరంతర విద్యుత్, పార్కులు, క్రీడా మైదానాలు వంటి మౌలిక సదుపాయాలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూసుకోవడమే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు వారి శుభకార్యాలు, సమావేశాలు జరుపుకునేందుకు కమిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే సమతానగర్‌లో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించినట్టు చెప్పారు. నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా మార్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎన్ని వేల కోట్లు నిధులు వెచ్చించడానికైనా వెనకాడడం లేదని, అందుకు వారికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కంచి బిక్షపతి, సమతా నగర్ అధ్యక్షుడు నరసింహ, ప్రధాన కార్యదర్శి రాజేందర్, వెంకటేష్, సుధాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, కరుణాకర్, విజయ్, సాయిలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : ఓల్డ్ బోయన్ పల్లి డివిజన్‌లో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సహకారంతో 24 గంటల కరెంటు ఇస్తుంటే రేవంత్ రెడ్డి రైతులకు మూడు గంటల కరెంటు మాత్రమే ఇస్తానని మాట్లాడడం బాధాకరమైన విషయమన్నారు. రైతన్నను అణగదొక్కే ధోర



ణిలో రేవంత్ రెడ్డి చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కల్యాణ లక్ష్మి రైతుబంధు, ధరణి, రైతు బీమా, దళిత బంధు లాంటి పథకాలను రద్దు చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తులకు రేపు రాబోయే ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మెడికల్ కళాశాల ఏర్పాటుతో మెరుగైన వైద్య సేవలు

ప్రభుత్వ విప్..ఆరికెపూడి గాంధీ

నవతెలంగాణ - కూకట్‌పల్లి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 100 ఎంబీబీఎస్ సీట్ల కెపాసిటీతో ,వైద్య కళాశాలను మంజూరు చేసిన సందర్భంగా సచివాలయంలో , ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద గౌడ్, మాధవరం కృష్ణారావులు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ మాట్లాడుతూ మెడికల్ కళాశాలను మంజూరు చేయడంతో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు.



నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే చర్యలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సీసీ రోడ్ల పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించుకుంటే తగిన చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ రావుల శేషగిరి హెచ్చరించారు. బుధవారం గాజులరామారం డివిజన్ పరిధి చంద్రగిరి నగర్ జరుగుతున్న సీసీ రోడ్డు పనులను అధికారుల, స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజల సహాయ సహకారాలతో డివిజన్‌లోని ప్రతి ప్రాంతంలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఏ సమస్య ఉన్నా దష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని అన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా రోడ్డుపనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవాబ్ భాయ్, ఎల్లాగౌడ్, హసన్ ఖాన్, మురళీకష్ణ, చందు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా భద్రత కోసం అండగా భరోసా కేంద్రం



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళా భద్రత కోసం భరోసా కేంద్రం అన్ని విధాలా అండగా నిలుస్తోందని, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళల భద్రతకు పెద్దపీట వేస్తోందని హోం మంత్రి మహమూద్ అలీ, నగర సీపీ సీవీ ఆనంద్ అన్నారు. బుధవారం బంజారాహిల్స్‌లోని సీసీసీలో హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సిఎస్‌సి), హైదరాబాద్ సిటీ పోలీసుల ఆధ్వర్యంలో 'స్త్రీ సమిట్-2023' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల సంక్షేమం, గౌరవం, సమానత్వం, సాధికారత విజయాలపై మాట్లాడారు. సైబర్ సెక్యూరిటీ, ఉమెన్ ఫోరమ్, ట్రాఫిక్ ఫోరమ్, యాంటీ నార్కొటిక్ ఫోరమ్ లాంటి వివిధ అంశాలపై మరింత అవగాహన అవసరమన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ చైర్మన్ డాక్టర్ డీ. నాగేశ్వరా రెడ్డి, హీరోయిన్ రాగేశ్వరి లూంబా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నక్క మల్లికార్జున్ ఆర్థిక సాయం



నవతెలంగాణ- మేడ్చల్

విద్యార్థులు కష్టపడి చదువుకొని గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని ప్రముఖ న్యాయవాది నక్క మల్లికార్జున్ సూచించారు. బుధవారం మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2022-23 బ్యాచ్‌కు చెందిన, 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నక్క మల్లికార్జున్ వారి తల్లి జ్ఞాపకార్థం ఆర్థిక సాయం అందజేశారు. ప్రశాంత్‌కు 9.3 గ్రేడ్ మార్కులకు గాను రూ.10 వేలు,దివ్య 8.8 గ్రేడ్ మార్కులకు గాను రూ.3వేలు, 8.7 గ్రేడ్ మార్కులు వచ్చిన ఇద్దరు విద్యార్థులు సాయి గణేష్, మమతలకు చెరో రూ.2500 లు అందజేసినట్టుగా తెలిపారు. ఈ సందర్భంగా నక్క మల్లికార్జున్ మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల లో ప్రథమ, ద్వితీయ, తతీయ మార్కులు సాధించిన విద్యార్థులకు తాను జీవితాంతం ఆర్థిక సహాయం అందజేస్తానని చెప్పారు. ప్రధానోపాధ్యాయుడు మధుసూధన్ రెడ్డి, ఉపాధ్యాయులు,గ్రామస్తులు జీ.అనంత్ రెడ్డి,కుమార్ యాదవ్,వర్గంటి కిషోర్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు చీరల పంపిణీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

నూతనంగా నియమితులైన ఆశా వర్కర్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న చీరలను (యూనిఫామ్) ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ చేతుల మీదుగా, ఎల్లమ్మబండ ప్రభుత్వ హాస్పి టల్లో డాక్టర్ మను పప్పన్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నాణ్యమైన వైద్య సేవలు అందడానికి ఎక్కువగా కషి చేస్తున్నది ఆశా వర్కర్లే అన్నారు. గర్భిణులకు మొదటి నెల నుంచి ప్రసవం వరకు కావలసిన టైంలో అన్ని రకాల మందులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎప్పటికప్పుడు వివరిస్తూ బాధ్యతలు చక్కగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ప్రధానకార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, రాములు గౌడ్, కూర్మయ్య, సాయిగౌడ్, మోజెస్, హాస్పి టల్ సిబ్బంది భవాని, ప్రియాంక, సుజి లీలా, రాధ, సంతోషి, శశిరేఖ, జ్యోతి, సీతారాం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

చెప్పులతో కొట్టి.. రేవంత్ బొమ్మ దహనం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన ప్రదర్శన చేపట్టారు. సూరారం సబ్ స్టేషన్ వద్ద రేవంత్ రెడ్డి బొమ్మను చెప్పులతో కొట్టి దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజును చేస్తుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో రైతులకు సరైన కరెంట్ అందించలేక పంటలు పండక చేసిన అప్పులు తీర్చలేక చాలా మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. మళ్లీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు మూడు గంటల కరెంట్ అందిస్తుందని, దీంతో గతంలో మాదిరిగా రైతులకు ఆత్మహత్యలే తప్ప మరో దారి ఉండదని అన్నారు. డివిజన్ ప్రెసిడెంట్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వం ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై అనుసరిస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యలకు నిరసనగా బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన సత్యాగ్రహ మౌన దీక్ష లో పాల్గొని సంఘీభావం తెలిపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సమస్యలపై మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ డి.అమోయ్‌కుమార్‌కు మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ బుధవారం వినతి పత్రం అందజేశారు. ఏఎస్‌రావు నగర డివిజన్ పరిధిలోని జైజవాన్ కాలనీవాసుల భూ రిజిస్ట్రేషన్, ఉప్పల్ డివిజన్‌లోని దేవేందర్ నగర్ కాలనీ, అంబేద్కర్ ఆవాస్ యోజన పథకం కింద ఇచ్చిన గృహాలకు లోన్ మాఫీ, లక్ష్మీనారాయణ కాలనీ ఇండస్ట్రియల్ జోన్ నుంచి రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలనికోరారు. కేటీఆర్‌నగర్‌ను గతంలో ఉప్పల్ భగాయత్ లే ఔట్‌లో చేర్చుతు హెచ్ఎండీఏ సంస్థ నోటిఫై చేసిందని తెలిపారు. ఇప్పటికీ ఆసమస్య అలాగే ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గంధం నాగేశ్వర్ రావు, మేకల హన్మంతురెడ్డి, ఆయా కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

యాద్గర్‌పల్లి గ్రామాభివృద్ధికి కృషి : కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-కీసర

యాద్గర్‌పల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. బుధవారం కీసర మండలం యాద్గర్‌పల్లి గ్రామంలో పర్యటించారు. సుమారు రూ.25లక్షలతో గ్రామంలోని మెయిన్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకు న్నారు. పలు ఆలయలను, ఈద్గా సందర్శించారు. సొంత నిధులతో గ్రామంలో సీసీ రోడ్లు, ఆలయ నిర్మాణలు చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చెర్మెన్ బెస్త వెంకటేష్, ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ , సర్పంచ్ వుట్ల రాజు, ఎంపీటీసీ వెంకటేష్, కీసర బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

- వారి న్యాయమైన సమ్మె పట్ల వివక్ష తగదు
- జీవో 60ని పకడ్బందీగా అమలు చేయాలి
- తక్షణమే చర్చలకు పిలవాలి
- కార్మికుల అర్ధనగ్న ప్రదర్శనలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల పెంపు జీవో 60ని పకడ్బందీగా అమలు చేసి వారికి కనీస వేతనం ఇవ్వాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. కీసర ఎంపీడీవో ఆఫీస్ ఎదుట ఏడు రోజులుగా జరుగుతున్న సమ్మెకు బుధవారం కేవీపీఎస్ జిల్లా నాయకత్వంతో కలిసి స్కైలాబ్ బాబు సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. అనంతరం కార్మికుల అర్ధనగ్న ప్రదర్శనలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కార్మికులతో వెట్టిచాకిరీ చేయించే జీవో 51ని రద్దు చేసి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. తక్షణమే గ్రామ పంచాయతీ కార్మికులను చర్చలకు ఆహ్వానించాలన్నారు. వారి న్యాయమైన సమ్మె పట్ల వివక్ష తగదన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెలో న్యాయం, ధర్మం, నీతి ఉందన్నారు. గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసమే నేడు సమ్మె చేపట్టినట్టు తెలిపారు. కార్మికులను పర్మినెంట్ చేస్తామనీ, వేతనాలు పెంచుతామని సీఎం గతంలో అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటలు నిలబెట్టుకోవాల న్నారు. జీవో 51 ద్వారా మల్టీపర్పస్ విధా నాన్ని తీసుకొచ్చి కార్మికులకు పని భారం పెంచడం సరికాదన్నారు. ప్రమాదవశాత్తు కార్మికులు చనిపోతే ప్రభుత్వం కనీసం ఎక్స్‌గ్రేషియా కూడా ఇవ్వలేకపోవడం సిగ్గు చేటన్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ నేడు టెంట్ల వద్ద మద్దతు ఇచ్చినప్పటికీ అసలు కార్మికుల ప్రాథమిక హక్కులను కాల రాసి కార్పొరేట్లకు ఉపయోగపడే నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మికుల పొట్టలు కొట్టి కార్పొరేట్లకు కేంద్రం మేలు చేస్తుందన్నారు. 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచిన ఘనత బీజేపీకి సర్కార్‌దే అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీపీ జేఏసీని చర్చలకు ఆహ్వానించి సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు. మరింత ఐక్యమత్యంతో ఉద్యమించి డిమాండ్లు సాధించుకోవాలన్నారు. కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం అండగా నిలబడుతుందని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.కపాసాగర్, ఎస్‌బాలపీరు, గ్రామపంచాయతీ సిబ్బంది జేఏసీ జిల్లా నాయకులు, గ్రామపంచాయతీ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.శ్రీనివాస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శివబాబు, గ్రామపంచాయతీ యూనియన్ మండల కార్యదర్శి (ఐఎఫ్టీయూ) ఎం.నరసింహ, రవి, సీఐటీయూ మండల నాయకులు సుక్కమ్మ, వెంకటేష్, యాదయ్య పాల్గొన్నారు.

మ్యాక్సివిజన్ ఐ హాస్పిటల్‌లో
క్వాడ్రియా రూ.1300 కోట్ల పెట్టుబడులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

క్వాడియా క్యాపిటల్ (క్వాడ్రియా), ఆసియాలోని అతిపెద్ద హెల్త్‌కేర్-ఫోకస్డ్ ప్రయివేటు ఈక్విటీ సంస్థల్లో ఒకటి. మాక్సివిజన్ ఐ హాస్పిటల్ (మాక్సివిజన్'లో రూ.1,300 కోట్ల వరకు పెట్టుబడిని ప్రకటించింది. వేగంగా అభివద్ధి చెందుతున్న ప్రయివేటు కంటి సంరక్షణ క్లినిక్‌లు. క్వాడియా మైనారిటీ వాటా కోసం దాదాపు రూ.600 కోట్ల ప్రారంభ పెట్టుబడిని చేస్తుంది. మరియు అదనపు వాటా కోసం రూ.700 కోట్ల వరకు పెట్టుబడి పెడుతుంది. ఇది మ్యాక్సివిజన్ స్కేల్ సామర్థ్యానికి మద్దతునిచ్చేలా, కంటి సంరక్షణ సేవల రంగంలో అతిపెద్ద పెట్టుబడుల్లో ఒకటిగా ప్రాతినిధ్యం వహిస్తుంది. ఓక్యులోప్లాస్టీ, నియోనాటల్, పీడియాట్రిక్ కంటి సంరక్షణ, మ్యాక్సివిజన్ ప్రమోటర్, చైర్మెన్ డాక్టర్ జీఎస్‌కే వేలు మాట్లాడుతూ ' కొన్నేండ్లుగా మా వ్యాపారం అద్భుతంగా అభివద్ధి చెందింది. నేడు మేం ముఖ్యంగా సౌత్, వెస్ట్‌లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, అత్యంత విశ్వసనీయమైన నేత్ర సంరక్షణ ప్రదాతల్లో ఒకరిగా ఉన్నందుకు గర్విస్తున్నాం. క్వాడ్రియా నైపుణ్యం, మూలధనం, కార్యాచరణ విలువల సష్టిపై దష్టి కేంద్రీకరించడం వల్ల సరసమైన, నాణ్యమైన కంటి సంరక్షణను కోరుకునే రోగులకు స్కేలింగ్, ఆవిష్కరణలు, డెలివరీలను కొనసాగించడానికి మమ్మల్ని మరింత మెరుగైన స్థితిలో ఉంచుతుంది' అని తెలిపారు.

తిరుమలగిరిలో ఘనంగా బోనాల జాతర



నవతెలంగాణ-కంటోన్మెంట్

తిరుమలగిరి లాల్ బజార్‌లోని మహంకాళి దేవాలయంలో బుధవారం బోనాలు జాతర ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పరచుకుని ప్రత్యేక పూజలు చేశారు. జాగృతి అధ్యక్షురాలు నాగిని సరిత ప్రత్యేకంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు. స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించారు.

సమస్యల పరిష్కారానికే పాదయాత్ర : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

సమస్యల పరిష్కారానికే పాదయాత్ర నిర్వహిస్తున్నామని ఉప్పల్ బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. బుధవారం కాప్రా డివిజన్ పరిధిలోని వంపుగూడ శివాలయం నుంచి ఎల్లారెడ్డిగూడ, దాబా గార్డెన్, పద్మారావు నగర్, దుర్గా నగర్, సూర్యనగర్, యాదవ బస్తీ, ఓల్డ్ కాప్రా లక్ష్మీ చెన్నకేశవ దేవాలయం ప్రాంతలలో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజుతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. వంపుగూడలో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, సీసీ రోడ్లు, త్రీఫేస్ లైన్ విద్యుత్, 30ఫీట్ల లింకు రోడ్డు, వంపుగూడ టూ ఎన్ఆర్ఐ కాలనీ, గౌరీనాథ్‌పురం డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు వారి దృష్టికి తీసుకెళ్లారు. తాగునీరు పైపులైను వేసి లీకేజీ సమస్యను అరికట్టాలని కోరారు. పద్మారావునగర్‌లో సీసీ కెమెరాలు, పార్క్, సీసీ రోడ్లు, ఆసరా పెన్షన్స్ ఇవ్వాలని స్థానిక కాలనీలవాసులు ఎమ్మెల్యే వినతి పత్రాలు అందజేశారు. సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. పాదయాత్రలో కార్పొరేటర్ జేర్రిపోతుల ప్రభుదాస్, కాప్రా డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుడుగు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్, బేతాళ బాలరాజు, ఏనుగు సీతారాం రెడ్డి, బద్రుద్దీన్, మచ్చ పాండు, కొండలు గౌడ్, మల్లారెడ్డి, గణేష్, బిక్షపతి,చందు, గౌస్, సుశీల్, బంటి సంతు, బాబ్లు, హేమంత్, శివకుమార్, కిట్టు , పిల్లి సాయిరాం, సోమ నాథ్ తదితరులున్నారు.

ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు

- అవినీతి కూపంలో టౌన్ ప్లానింగ్



నవతెలంగాణ-బేగంపేట్

బేగంపేట్ సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ పరిధిలో ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి. నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు సాగుతున్నా అధికారులు అవినీతి నిద్రమత్తులో జోగుతున్నారు.

గాల్లో పేక మేడల్లా అక్రమ నిర్మాణాలు

బేగంపేట సర్కిల్ పరిధిలోనిగాల్లో పేక మేడల్లా అక్రమ నిర్మాణాలు సాగతున్నాయి. 560 గజాల్లో గాల్లో మేడలు కడుతున్నారు. గతంలో ఇలాంటి భవనాల్లో అగ్ని ప్రమాదాలు జరిగి మనుషుల ప్రాణాలుగాల్లో కలిసిపోయినా అధికార యంత్రాంగానికి పట్టింపు లేదు. సింధికాలనీలోని సింధూ భవన్ వెనుక వైపు ఓ భారీ భవనం నిర్మాణం జరుగుతుంది. ఈ భవనంలో గతంలో రెండు అంతస్తులు ఉండగా అదనంగా పాత భవనంపైనే నిర్మాణం చేపట్టారు. ఇంటి ముందు వదలిన స్థలంలో నాలుగు అంతస్తుల వరకు నిర్మాణం సాగిస్తున్నారు. అధికారులు ఈ భవనాలకు ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా చోద్యం చూస్తుండటం గమనార్హం. నగరంలో ఎక్కడా సెల్లార్ల నిర్మాణాలకు అనుమతి లేదు. రాష్ట్రపతి రోడ్డులో సెల్లార్లు తొవ్వదని అధికారులు చెప్తున్నా అక్రమ సెల్లార్ల నిర్మాణాలు సాగుతున్నాయి.

బేగంపేట సర్కిల్ మొత్తంలో కేవలం చైన్మెన్లతోనే నడుస్తుంది. వీరే ఇక్కడ కీలకంగా మారి అధికారులపై పెత్తనం చలాయిస్తున్నారు. అక్రమ నిర్మాణాల వద్ద వసూళ్లు చేసి అందులో అధికారులకు కొంత సమర్పిస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఏసీపీ ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే అన్నట్లుంది. అధికారులు అవినీతిలో భాగస్వామ్యం అవుతున్నారు. దీంతో కిందిస్థాయి సిబ్బంది ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతుంది. డీసీ ముందు ఉన్నా ఏదీ అడిగే సాహసం చేయలేరు. ఎవరైనా ప్రశ్నిస్తే ఇక్కడి నుంచి ట్రాన్స్‌ఫర్ చేయించండి అంటూ దండం పెడుతుంటారు. ఇటీవల సికింద్రాబాద్ వచ్చిన జోనల్ కమిషనర్ రవికిరణ్ అయినా టౌన్ ప్లానింగ్ విభాగంపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతన్నారు. అవినీతి అధికారులను, సిబ్బందిని బదిలీ చేయించి అక్రమనిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ క్రిస్టఫర్‌ను వివరణ కోరగా తనిఖీ చేసి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

కాలనీలల్లో కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి పర్యటన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్‌లో షైలీ గార్డెన్, రాఘవ కళ్యాణ్ కాలనీలలో బుధవారం బీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు కొత్తపల్లి మీనాఉపేందర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీవాసులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి, పార్కుల అభివృద్ధి, ఇతర మౌళిక వసతులపై చర్చించారు. కాలనీవాసులు తనకు చెప్పిన సమస్యలన్నీ మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకు వెళ్లి ఆయన సహకారంతో అన్ని పనులు చేపడతానని హామీ ఇచ్చారు.

సమస్యలను పరిష్కరిస్తా : కార్పొరేటర్ సునీత



నవతెలంగాణ నేరేడ్‌మెట్

పీబీ సూర్యనగర్‌లో కాలనీలోని సమస్యలన్నీ పరిష్కారం చేస్తానని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతాయాదవ్ అన్నారు. బుధవారం ఆమె డివిజన్ పరిధిలోని పీబీసూర్యనగర్‌లో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. డ్రయినేజీ, సీసీ రోడ్డు సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్‌ను కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..డ్రయినేజీ సమస్యను గతంలో అప్పటి జీహెచ్ ఎంసీ కమిషనర్ దాన కిషోర్ దృష్టికి తీసుకెళ్ల గా రూ. 4,60,000 మంజూరు చేశారని తెలిపారు. డ్రయినేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టారని గుర్తు చేశారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పని మొదలు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దయానంద్, వేణు, నరేష్, అంబిక, తదితరులున్నారు.

డాక్టర్‌ను నియమించాలని మెడికల్ ఆఫీసర్‌కు వినతి



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ బస్తీ దవాఖానాలో డాక్టర్‌ను నియమించాలని జమ్మిగడ్డ మెడికల్ ఆఫీసర్‌కు స్థానికులు బుధవారం వినతిపత్రం అందజేశారు. డాక్టర్ లేకపోవడంతో ప్రజలు, గర్భిణీలు, వృద్ధులు, చిన్న పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఉప్పల్ నియోజకవర్గం బీజేపీ అధికార ప్రతినిధి లక్ష్మణ్ గౌడ్ వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం డాక్టర్‌ను నియమించాలని కోరారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



నవతెలంగాణ-కీసర

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ ఇచ్చిన విద్యా సంస్థల బంద్ విజయవంతం అయ్యింది. బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాల, ఇంటర్మీడియట్ కళాశాలలను బంద్ చేయించారు. కీసర మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అన్ని విద్యాసంస్థలు మూసివేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షు డు రాథోడ్ సంతోష్ మాట్లాడు తూ..విద్యాసంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదన్నారు. గురుకులాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు ఇవ్వలేదని తెలిపారు. సొం త భవనాలు లేక అసౌకర్యాలతో అద్దె భవనాల్లో నడు స్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 24 వేల టీచర్ ఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకం 2018లో ప్రకటించి ఎందుకు అమలు చేయడం లేదన్నారు. చాలా కళాశాలలో ల్యాబ్స్, లైబ్రరీ, అదనపు తరగతి గదులు లేక విద్యార్థులు చేరలేదని వాపోయారు. రాష్ట్రంలో ఐదేండ్ల నుంచి రూ.5,177 కోట్లు స్కాలర్‌షిప్స్ పెండింగ్‌లోఉన్నాయని చెప్పారు. వాటిని విడుదల చేయకుండా ప్రభుత్వం కావాలనే పేద విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేస్తుందని దుయ్యబట్టారు. కార్పొరేట్ విద్యాసంస్థల మాదిరిగా కమర్షియల్ ట్యాక్స్, కరెంట్ బిల్లులు, వాటర్ బిల్లులు కమర్షియల్ పరిధిలోని నుంచి డోమెస్టిక్ పరిధిలోకి మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాప్రా మండల కార్యదర్శి తీగల అరుణ్, ఎస్ఎఫ్ఐ కాప్రా మండల ఉపాధ్యక్షుడు సాయి, నాయకులు భాస్కర్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళా వికాస్ సాగ్



నవతెలంగాణ-కంటోన్మెంట్

బలంరాయి క్లాసిక్ గార్డెన్స్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మహిళ వికాస్ సాగ్ ఏర్పాటు చేశారు. ఈ సభకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, షీ టీం సీఐ ధనలక్ష్మీ, బేగంపేట్ సీఐ శ్రీనివాస్, పలువురు నాయకులు హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో మహిళా సాధికారత కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. షీటీమ్స్, మిషన్ భగీరథ, కేసీఆర్ కిట్, కల్యాణ లక్ష్మీ వంటి పథకాలు కేసీఆర్ సుపరిపాలనకు నిదర్శనమని తెలిపారు. కంటోన్మెంట్‌లో సుమారు 10 వేల మంది మహిళలకు చీరలను ప్రతి ఏడాది అందిస్తుందని వివరించారు. కార్యక్రమంలో బోయినపల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ హారిక ఆనంద్ బాబు, మార్కెట్ డైరెక్టర్ నయీం, బీఆర్ఎస్ నాయకులు ముప్పిడి మధుకర్, మహిళ వికాస్ సాంగ్ సభ్యులు మంజు, రేఖ, శైలజ, భాగ్య, శ్రోజ్ఞ, సంధ్య, మమత, భిక్షపతి, సురేష్, శ్రీకాంత్, సోమయ్య, ప్రవీణ్ యాదవ్, బాబులు,నరేష్, షోహెడ్ అలీ, నాగరాజు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-కంటోన్మెంట్

తిరుమలగిరి లాల్బజార్‌లో బోనాల సందర్భంగా బుధవారం మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాజశేఖర్‌రెడ్డి ఏడోవార్డు అధ్యక్షుడు తేజ్‌పాల్ కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కుమార్తెలు లాస్య నందిత, నివేదిత, మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి హాజరైయ్యారు.

IN THE COURT OF THE I ADDITIONAL CHIEF JUDGDE: CITY CIVIL COURT: AT SECUNDERABAD
O.S.No. 65 of 2023

BETWEEN:
Smt.Shanta Srinivasan & 2 others ....Plaintiffs
And
Sri.A.Chidambara Sastry & 2 others ....Defendants

To
All concerned

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, AT ALAIR
O.S. No. 197 OF 2022

BETWEEN :
D. Ram Reddy ....Plaintiff
A N D
Smt. Chamakura Venkata Narasamma & others ....Defendants

To
1. Smt. Chamakura Venkata Narasamma, W/o. Late Ram Reddy, Aged about 80 years, Occ : Household, R/o. 8-30/11, Sai Nagar, Peerjaguda, Doduppal, Medchal-Malkajgiri District.
2. Chamakura Santosh Reddy, S/o. Late Chamakura Ramakrishna Reddy, Aged Major, Occ. : Business, R/o. 9-2/3/50, Plot No.64, Ashok Nagar, Boduppal, Ghatkesar, Medchal-Malakjgiri District.
3. Smt. Ch. Urmila, W/o. Late Ch. Laxma Reddy, Aged major, Occ. : Housewife, R/o. H.No.8-30/1, Sai Nagar, Firzadiguda, Boduppal, Medchal-Malkajgiri District.
4. Chamakura Vignesh Reddy, S/o. Late Chamakura Ramakrishna Reddy, Aged Major, Occ. : Business, R/o. H.No.8-30/1, Sai Nagar, Firzadiguda, Boduppal, Medchal-Malkajgiri District.
5. Chamakura Srinivas Reddy, S/o. Late Ram Reddy, Aged Major, Occ. : Business, R/o.9-2/3/50, Plot No. 64, Ashok Nagar, Boduppal, Ghatakesar, Medchal-Malkajgiri District.
6. Chamakura Shekar Reddy, S/o. Chamakura Srinivas Reddy, Aged Major, Occ. : Business, R/o. H.No.8-30/1, Sai Nagar, Firzadiguda, Boduppal, Medchal-Malkajgiri District.
7. Chamakura Rajavardhan Reddy, S/o. Ch. Chandram Reddy, Aged Major, Occ. : Business, R/o. H.No.8-30/1, Sai Nagar, Firzadiguda, Boduppal, Medchal-Malkajgiri District.
8. Chamakura Chandram Reddy, S/o. Late Ch. Ram Reddy, Aged Major, Occ. : Business, R/o.9-2/3/50, Plot No. 64, Ashok Nagar, Boduppal, Ghatakesar, Medchal-Malkajgiri District.
9. Chamakura Saketh Reddy, S/o. Ch. Vasudev Reddy, Aged Major, Occ. : Business, R/o.9-2/3/50, Plot No. 64, Ashok Nagar, Boduppal, Ghatakesar, Medchal-Malkajgiri District.

NOTICE

Please take notice that the Plaintiff has filed the above suit seeking perpetual injunction against 1 to 9 of you. All of you failed to receive the summons sent by the court through R.P.A.D. The above suit is posted to **02-08-2023**. You may therefore enter your appearance in the above suit either in person or through your counsel failing which the matter will be decided on merits, in your absence.

(By order of the Hon'ble court)
Sd/- K. Rohit & Associates,
Advocates,
1-1-65, Santosh Nagar, Malkajgiri, Hyderabad - 500 047. Cell : 8121828998

INTHE COURT OF THE HON'BLE XIV ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT,
AT : HAYATHNAGAR
O.S.NO. 499 OF 2019

Between:
Boddu Nalini .....Paintiff
AND
D.Srinivas Rao & others ...Defedents

To,
Defendant No:3] K.Manoj reddy, S/o.K.Sai Reddy, Aged :54 years,Occ: Business, R/o .Plot No:160, Dwaka puram Colony, Near High Court Colony Vansthalipuram, R.R.District

The above mentioned Plaintiff has filed the present suit for Declaration of Title and perpetual injunction againt the Defendants As per the orders passed by this Hon'ble court Iam issuing this Publication in news paper to the Defendent no:3, Mr.Manoj Reddy in the above Suit. Hence You are hear by requiredto apper before this Hon'ble court on **31-07-2023 at 10:30A.M.** either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

//BY ORDER OF THE COURT//
M/S.P.SRIDHAR
ADVOCATE
11-13-43. Road No.1. Alakapuri Colony, Hyderabad
Cell:9848944637

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT
AT : HAYATH NAGAR
O.S. No.08 OF 2018

Between:
Jannet Malini Thyagaraj .....Plaintiff
AND
Korrapati Srinivas Rao & others. .....Defendants

To,
1. Sri. Korrapati Srinivas Rao, S/o. Late K. Venkaiah, Aged about 80 years, Occ: Business, R/o. Plot No.25, Andhra Bank Colony, Hyderabad. **(Defendant No. 1)**
2. Sri. Kalakonda Purushotham Rao, S/o. Late K. Bheem Rao, Aged about 55 years, Occ: Business, R/o. H.No.1-9-312/A/B, C-2, Vijaya Pratap Apartments, Vidyanagar, Hyderabad. **(Defendant No.2)**

Please take notice that the plaintiff has filed the above suit for Perpetual Injunction against you in respect of the below described schedule of property. The said suit is posted on **24-07-2023** for your appearance and reply, if any.

Therefore you are hereby directed to make it convenient to appear either in person or through duly instructed agent/pleader on the said date at **10.30 A.M. before the Hon'ble Court**, as otherwise, the Hon'ble Court will proceed with the matter in your absence.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of land bearing open Plot Nos. 351 & 352 each admeasuring 267 Sq.Yards in total 534 Sq.Yards or 446.48 Sq, mtrs In the layout consisting of Survey Nos. 98 to 106 situated in Abdullapur village & Gram Panchayath, Hayathnagar Revenue Mandal, (Now under Abdullopurmet Handal) R.R.District, Hyderabad East Registration Sub-District (now SRO Pedda Amberpet), bounded by: **North** : Plot No.353, **South** : Plot No.350 **East** : 40' wide Road, **West** : Plot Nos.357 & 358

// BY ORDER OF THE COURT //
MATTAPALLY SRINIVAS
ADVOCATE
H.No. 2-3-930, Road No. 2, Arunodaya Nagar colony, Nagole, Hyderabad - 068.
Cell: 9848804811 Counsel for Plaintiff

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, AT ALAIR
I.A. No. 519 OF 2022
IN
O.S. No. 197 OF 2022

BETWEEN :
D. Ram Reddy ....Petitioner/Plaintiff
A N D
Smt.Chamakura Venkata Narasamma & others ....Respondents/Defendants

To
1. Smt. Chamakura Venkata Narasamma, W/o. Late Ram Reddy, Aged about 80 years, Occ : Household, R/o. 8-30/11, Sai Nagar, Peerjaguda, Doduppal, Medchal-Malkajgiri District.
2. Chamakura Santosh Reddy, S/o. Late Chamakura Ramakrishna Reddy, Aged Major, Occ. : Business, R/o. 9-2/3/50, Plot No.64, Ashok Nagar, Boduppal, Ghatkesar, Medchal-Malakjgiri District.
3. Smt. Ch. Urmila, W/o. Late Ch. Laxma Reddy, Aged major, Occ. : Housewife, R/o. H.No.8-30/1, Sai Nagar, Firzadiguda, Boduppal, Medchal-Malkajgiri District.
4. Chamakura Vignesh Reddy, S/o. Late Chamakura Ramakrishna Reddy, Aged Major, Occ. : Business, R/o. H.No.8-30/1, Sai Nagar, Firzadiguda, Boduppal, Medchal-Malkajgiri District.
5. Chamakura Srinivas Reddy, S/o. Late Ram Reddy, Aged Major, Occ. : Business, R/o.9-2/3/50, Plot No. 64, Ashok Nagar, Boduppal, Ghatakesar, Medchal-Malkajgiri District.
6. Chamakura Shekar Reddy, S/o. Chamakura Srinivas Reddy, Aged Major, Occ. : Business, R/o. H.No.8-30/1, Sai Nagar, Firzadiguda, Boduppal, Medchal-Malkajgiri District.
7. Chamakura Rajavardhan Reddy, S/o. Ch. Chandram Reddy, Aged Major, Occ. : Business, R/o. H.No.8-30/1, Sai Nagar, Firzadiguda, Boduppal, Medchal-Malkajgiri District.
8. Chamakura Chandram Reddy, S/o. Late Ch. Ram Reddy, Aged Major, Occ. : Business, R/o.9-2/3/50, Plot No. 64, Ashok Nagar, Boduppal, Ghatakesar, Medchal-Malkajgiri District.
9. Chamakura Saketh Reddy, S/o. Ch. Vasudev Reddy, Aged Major, Occ. : Business, R/o.9-2/3/50, Plot No. 64, Ashok Nagar, Boduppal, Ghatakesar, Medchal-Malkajgiri District.

NOTICE

Please take notice that the Petitioner herein has filed the above I.A. seeking ad-interim injunction against 1 to 9 of you and another. All of you failed to receive the summons sent by the court through R.P.A.D. The above I.A. is posted to 02-08-2023. You may therefore enter your appearance in the above I.A. either in person or through your counsel failing which the matter will be decided on merits, in your absence.

(By order of the Hon'ble court)
Sd/- K. Rohit & Associates,
Advocates,
1-1-65, Santosh Nagar, Malkajgiri, Hyderabad - 500 047. Cell : 8121828998

IN THE COURT OF THE HON' BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-III ADDL. CHIEF-JUDGE, CITY CIVIL COURT, HYDERABAD
M.V.O.P.No. 1919 OF 2022

Between:-
Kothavalasala Satyavathi & another ... Petitioners
AND
Narendhar Reddy S ... Respondent

TO
NARENDHAR REDDY S. S/o.S. Bal Reddy Aged : Major, Occ :Owner-Cum-Driverof the Crime Vehicle bearing No.TS-09-EL-9696 R/o.3-5-699/504, Sowbhagya Laxmi Residency, Narayanguda, Hyderabad - 500027.

Please take notice that the above named Petitioners herein filed the above Petition claiming compensation against you and the above said Petition is coming up for your appearance, henceyou are hereby directed to appear before the Hon'ble Court on **14-08-2023 at 10.30 a.m.,** in person orthrough Advocate, failing which the matter will be called and decided as per law.

// BY ORDER OF THE COURT //
G. GOPAL REDDY, &
K RAJA RAO,
ADVOCATES,
202, Rahmath Complex, Ameerpet, Hyderabad, Cell # 9908604545

AUCTION NOTICE
IN THE COURT OF THE HON'BLE 1st SENIOR CIVIL JUDGE
CITY CIVIL COURT,
AT : HYDERABAD
I.A . NO. 560 OF 2009
IN
O.S. NO. 3417 OF 2004

BETWEEN :-
K. J. Buddeshwar Rao & Others .....Petitioners/Plaintiffs
AND
K. Uma Maheshwara Rao & Others .....Respondents/Defendants

TO,
THE PUBLIC AT LARGE

Whereas the above named petitioners/ plaintiffs filed the above I.A. NO. 560 OF 2009. for passing final decree in the above partition suit. whereas the petitioners / plaintiffs and requesting the Hon'ble Court to sell away the property covered by the schedules appended hereunder as the property is not divisible. The Hon'ble Court on 13-07-2023 ordered for publication and open auction/sale of properties, covered by the A & B schedules described hereunder on 27-7-2023 at 10:30 A.M. onwards at Court premises of I Senior Civil Judge, City Civil Court, Hyderabad. Therefore, the public at large are hereby informed that the interesting parties may participate in the above said auction/sale, subject to the terms and conditions as laid down in C.P.C. and C.R.P. The other particulars and information can be had from the Advocate, whose address particulars area given hereunder or from the Court, during office hours on all working days.

SCHEDULE 'A' PROPERTY

All that of house bearing No. 12-11-514, situated at Warasiguda to an extent of 300 Sq. Yards is bounded by : **North**: Neighbours House, **South** : Neighbours House, **East** : Road, **West** : Neighbours House.

SCHEDULE 'B' PROPERTY

All that of House bearing No. 1-7-230 86 231, old house at Bakaram to an extent of 88 Sq. Yards Musheerabad Mandal, Hyderabad District, is bounded by : **South** : Road, **West** : H.No. 1-7-232, West : H.No. 1-7-229, **North** : House.

(BY ORDER OF THE COURT)
Sd/-
Counsel for the petitioner/plaintiff
B.Srinivasulu,
Jamuna Tiwari, Asma Begum,
Advocates,
Flat No.211, Santhosh Plaza Apartments, Vinaynagar Colony Nagarjuna Sagar Road, Saidabad-59,
Cell No. 989490 97394.

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, AT ALAIR
I.A. No. 520 OF 2022
IN
O.S. No. 197 OF 2022

BETWEEN :
D. Ram Reddy ....Petitioner/Plaintiff
A N D
Smt.Chamakura Venkata Narasamma & others ....Respondents/Defendants

To
1. Smt. Chamakura Venkata Narasamma, W/o. Late Ram Reddy, Aged about 80 years, Occ : Household, R/o. 8-30/11, Sai Nagar, Peerjaguda, Doduppal, Medchal-Malkajgiri District.
2. Chamakura Santosh Reddy, S/o. Late Chamakura Ramakrishna Reddy, Aged Major, Occ. : Business, R/o. 9-2/3/50, Plot No.64, Ashok Nagar, Boduppal, Ghatkesar, Medchal-Malakjgiri District.
3. Smt. Ch. Urmila, W/o. Late Ch. Laxma Reddy, Aged major, Occ. : Housewife, R/o. H.No.8-30/1, Sai Nagar, Firzadiguda, Boduppal, Medchal-Malkajgiri District.
4. Chamakura Vignesh Reddy, S/o. Late Chamakura Ramakrishna Reddy, Aged Major, Occ. : Business, R/o. H.No.8-30/1, Sai Nagar, Firzadiguda, Boduppal, Medchal-Malkajgiri District.
5. Chamakura Srinivas Reddy, S/o. Late Ram Reddy, Aged Major, Occ. : Business, R/o.9-2/3/50, Plot No. 64, Ashok Nagar, Boduppal, Ghatakesar, Medchal-Malkajgiri District.
6. Chamakura Shekar Reddy, S/o. Chamakura Srinivas Reddy, Aged Major, Occ. : Business, R/o. H.No.8-30/1, Sai Nagar, Firzadiguda, Boduppal, Medchal-Malkajgiri District.
7. Chamakura Rajavardhan Reddy, S/o. Ch. Chandram Reddy, Aged Major, Occ. : Business, R/o. H.No.8-30/1, Sai Nagar, Firzadiguda, Boduppal, Medchal-Malkajgiri District.
8. Chamakura Chandram Reddy, S/o. Late Ch. Ram Reddy, Aged Major, Occ. : Business, R/o.9-2/3/50, Plot No. 64, Ashok Nagar, Boduppal, Ghatakesar, Medchal-Malkajgiri District.
9. Chamakura Saketh Reddy, S/o. Ch. Vasudev Reddy, Aged Major, Occ. : Business, R/o.9-2/3/50, Plot No. 64, Ashok Nagar, Boduppal, Ghatakesar, Medchal-Malkajgiri District.

NOTICE

Please take notice that the Petitioner herein has filed the above I.A. seeking ad-interim injunction against 1 to 9 of you and another. All of you failed to receive the summons sent by the court through R.P.A.D. The above I.A. is posted to **02-08-2023**. You may therefore enter your appearance in the above I.A. either in person or through your counsel failing which the matter will be decided on merits, in your absence.

(By order of the Hon'ble court)
Sd/- K. Rohit & Associates,
Advocates,
1-1-65, Santosh Nagar, Malkajgiri, Hyderabad - 500 047. Cell : 8121828998

నెల రోజులు గడుస్తున్నాయి.. మా సమస్యలు పరిష్కరించట్లేదు..

- తెలంగాణ ప్రభుత్వ డాక్టర్ల సంఘం హెచ్చరిక

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ వైద్యుల సమస్యలు పరిష్కారం కోసం ఏండ్లుగా ఎదురు చూస్తున్నామని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రభుత్వ వైద్యు లు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్క రించాలని రాష్ట్ర ప్రభుత్వానికి నెల రోజులు గడువు ఇస్తున్నామని ప్ర భుత్వ వైద్యుల సంఘం ఉస్మానియా హడాక్ కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ రంగ అజ్మీరా అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 2016 నుంచి 2019 వర కు పీఆర్సీ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, ఈ విషయంపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావును అడిగితే.. ఫైల్ సీఎం దగ్గర ఉందంటూ చెబుతున్నారని తెలిపారు. ప్రభుత్వ వైద్యులకు ట్రాన్స్ పోర్ట్ అలవెన్సులు. డీఏలు నిలిపివే శారని, గతేడాది ఆగస్టులో చేయాల్సిన ప్రక్రియ కూడా ఇప్పటికీ మొదలు కాలేదని మండిపడ్డారు. ఈ విషయంపై మంత్రికి పలుమార్లు వినతి పత్రం అందజేశామని గుర్తు చేశారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో ప్రభుత్వ వైద్యులకు అవమానం జరిగిందని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం లీగల్ ప్రెసిడెంట్ డాక్టర్ వల్లం ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యల పై సీఎం కేసీఆర్ వెంటనే స్పందించి తమ సమస్యలు పరిష్కరించడం తో పాటు ఉస్మానియా హాస్పిటల్ కు కొత్త కొత్త ఆసుపత్రి భవనాన్ని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ శేఖర్ సింగ్, కోశాధికారి డాక్టర్ మురళీకృష్ణ, ప్రతినిధులు డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ రాణి. డాక్టర్ రవి, డాక్టర్ శివరాం, డాక్టర్ అక్బర్ పాషా, డాక్టర్ ప్రదీప్, జూనియర్ వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ పవన్ కళ్యాణ్, ఉపాధ్యక్షులుడా. రవి పాల్గొన్నారు.



ఇండ్ల పట్టాల దరఖాస్తుల పరిశీలన

నవతెలంగాణ-బంజారాహిల్స్



ప్రభుత్వ స్థలంలో నివసిస్తూ పట్టాల కోసం అర్జీలు పెట్టుకున్న లబ్దిదారుల ఎంపికను రెవెన్యూ అధికారులు బుధ వారం పరిశీలించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఖైరతాబాద్ ఎమ్మార్వో పరిధిలోని అన్ని బస్తీలలో, 59, 58 జీవో కింద అర్జీల ఎంపికను రెవెన్యూ అధికారులు ఐదు టీములుగా ఏర్పడి పరిశీలిస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగా ఎస్‌పీఆర్ హిల్స్‌లో గత మూడు వారాలుగా ఒక టీంలోని స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఆదిలక్ష్మి, ఆర్డీవో ఆఫీసు నుండి వచ్చిన డిప్యూటీ తహసీల్దార్ భిక్షం, జూనియర్ అసిస్టెంట్ రమేష్ బృందం మొదటగా 59 జీవో కింద వచ్చిన 72 అర్జీలు, 58 జీవో కింద 256 అర్జీలను పరిశీలించినట్లు తెలిపారు. రెండు, మూడు రోజుల్లో పరిశీలన పూర్తి చేసి పూర్తి నివేదిక కలెక్టర్ ఆఫీస్‌లో అందిస్తామని, అర్హులైన వారికి పట్టాలు జారీ చేస్తారన్నారు. అక్కడ స్థానిక ప్రజలు 59, 58 కింద అర్జీలు పెట్టుకున్న వారి పేర్లు ఎవరి వద్ద ఉనయో తెలియక కొంచం గందరగోళంలో ఉన్నట్టు బస్తీ ప్రజలు తెలిపారు.

సంతోష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జాయింట్ రిజిస్టర్ ఎల్లేష్'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఏఐవైఎఫ్ నేషనల్ వర్క్‌షాప్‌కు హాజరైన సిపిఐ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ ను ఉస్మాని యా యూనివర్సిటీ మాజీ జాయింట్ రిజిస్టర్ ఎల్లేష్ మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఎల్లేష్ మాట్లాడుతూ..సంతోష్ కుమార్ గతంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ విద్యార్థి సం ఘాలు, రాజకీయాలలో క్రియాశీలకంగా పని చేసి దేశంలో విద్యార్థి, యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటం చేశారని గుర్తు చేశారు.

ఓయూలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల బోనాల ర్యాలీ

నవతెలంగాణ-ఓయు

కాంట్రాక్టు అసిస్టెంట్లను రెగ్యులరైజ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఓయూలో ఎల్లమ్మ దేవతకు బోనాలు సమర్పించారు. బుధవారం ఓ యూ ఆర్ట్స్ కళాశాల నుంచి మహిళా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు బోనాలు సమర్పించి అనంతరం ఎల్లమ్మ దేవతకు పూజలు చేసి బోనా లు సమర్పించారు.ఈ సందర్భంగా కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వేల్పుల కుమార్ మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12 యూనివర్సిటీలలో బోధన, పరిశోధన, పరిపాలన విధుల్లో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు పని చేస్తూ తమ జీవితాలను యూనివ ర్సిటీలకు త్యాగం చేశారని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ నాయ కు రాలు డాక్టర్ స్రవంతిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయ కులు తాళ్లపల్లి వెంకటేష్, డాక్టర్ సనత్, డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ రామలింగం, డాక్టర్ రాధిక,డాక్టర్ విజయేందర్ రెడ్డి,డాక్టర్ మాధవి,డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు,డాక్టర్ మంథని శంకర్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ కిరణ్,డాక్టర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



'మారుతున్న కాలానికి అనుగుణంగా మారుతున్న ఆహారపు అలవాట్లు'

మహర్షి యోగా హెల్త్ ఫౌండేషన్ చైర్మెన్ నరేంద్ర కుమార్ శర్మ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

మారుతున్న కాలానికి అనుగుణంగా కొంతమంది తీసుకునే ఆహారపు అలవా ట్లు మారుతున్నాయని, ఇతర కారణాలతో ప్రతి మనిషి ఏదో ఒక వ్యాధుల బారిన పడుతున్నారని మహర్షి యోగా హెల్త్ ఫౌండేషన్ చైర్మెన్ నరేంద్ర కుమార్ శర్మ గుర్తు చేశారు. బుధవారం విలేకర్ల సమావేశంలోఆయన మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థిని, విద్యార్థులకు యోగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకోవాలని కోరారు. యోగా ద్వారా ఆత్మ విశ్వాసం, దృఢమైన సంకల్పం అలవడుతుందన్నారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ నూతన కార్యవ ర్గాన్ని ఎన్నుకున్నారు.ఫౌండేషన్ కన్వీనర్లుగా వి.నరేష్, టి.మహేందర్, ఎన్.ప్రవీణ్, ఎస్.నగేష్ కుమార్ లను ప్రకటించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు శిక్ష

20 మందికి జరిమానా

నవతెలంగాణ-ముషీరాబాద్

మద్యం సేవించి వాహనాలు నడుపిన ముగ్గురికి జైలు శిక్ష 20 మందికి జరిమానా విధించిన స్థానిక డివిజన్ పరిధిలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆకుల సతీష్ తెలిపిన వివరాల ప్రకారం చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో తాగి వాహనం నడిపి పట్టుబడ్డ వారి మీద కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా నాంపల్లి కోర్టు జడ్జి జరిమానా ముగ్గురికి మూడు రోజులకు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

ఓయూలో సెల్యులార్ మొబైల్ టవర్ ప్రారంభం

నవతెలంగాణ-ఓయూ



సెంటినరీ బాలికల హాస్టల్ విద్యార్థుల కోసం కొత్తగా నిర్మించిన సెల్యులార్ మొబైల్ టవర్‌ను బుధ వారం ఓయూ వీసీ ప్రొ.రవిందర్ ప్రారంభిం చారు. ఓయూ పాలకమండలితో ఒప్పందంలో భాగంగా ఇండస్ టవర్ ఈసెల్యులార్ టవర్‌ను నిర్మించినట్లు, దశాబ్దాలుగా విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, ఇతర ఉద్యోగులు మొబైల్ సిగ్నల్ సరిగా లేకపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలంటే మొబైల్ సెల్యులార్ సిగ్నల్ తప్పని సరి కావటంతో సెల్యులార్ టవర్ ను అందుబాటులోకి తీసుకొచ్చామని ఈ సందర్భంగా ప్రొ.రవిందర్ అన్నారు.బాలికల హాస్టల్ తో పాటు పక్కనే ఉన్న ఐసీఎస్ఎస్ఆర్, అంతర్జాతీయ అధ్యయన కేంద్రం సహ పక్కనే ఉన్న మిగతా హాస్టల్స్ సైతం మొబైల్ సేవలను వినియోగించుకునే వెసులు బాటు వచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీనారాయణ, డైరెక్టర్ ప్రొ.పెరుమళ్ల, నవీన్ కుమార్, క్యాంపస్‌లోని డీన్‌లు, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్, ఆయా కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

సాయి సూర్య డెవలపర్స్‌పై బాధితుల ఫిర్యాదు

కేసు నమోదు చేసిన మధురనగర్ పోలీసులు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

కొంత మంది లబ్దిదారులకు ఫ్లాట్స్ కట్టి స్తామని చెప్పి సాయి సూర్య డెవలపర్స్ పేరు తో డబ్బులు వసూలు చేసిన ఘటన డివిజన్ పరిధిలో చోటు చేసుకుంది. మహేష్ బాబు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న సాయి సూర్య డెవలపర్స్ ప్రకటనలు చూసి మోసపోయామని, తమకు న్యాయం చేయాలను కోరుతూ బాధితులు సతీష్ చంద్ర గుప్తా, నక్క విష్ణు ర్ధన్, ఇంకా 30 మంది డబ్బు చెల్లించి మోసపోయామని, తమకు న్యాయం చేయాలని మధుర నగర్ పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. సబ్ ఇన్స్‌పెక్టర్ కే.ఉదయ్ తెలిపిన వివరాల ప్రకారం సాయి సూర్య డెవలపర్స్ వారిపై సెక్షన్ 406,420 కింద కేసు నమోదు చేశామని, త్వరలో వారిని విచారించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



బుధవారం సుదర్శన యాగంలో పాల్గొన్నారు. ఆయనతో పాటు సీనియర్ నాయకులు పులిజాల గెలవయ్య, మోర శ్రీరాములు ముదిరాజు, ఎర్రబోలు నరసింహారెడ్డి, రామారావు యాదవ్ రాగుల ప్రవీణ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

విద్యుత్ ఉద్యోగులకు ఒకటో తేదీనా వేతనాలు ఇవ్వాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

విద్యుత్ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు ఇవ్వాలని టీఎస్ యుఈఈయు - సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.గోవర్ధన్ డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో బేగంబజార్ డివిజన్ కార్యాలయం ముందు డివిజన్ లో పని చేసే విద్యుత్ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. అనం తరం డివిజన్ డీఈ నెహ్రూ నాయక్ కు వినతి పత్రం కమిటి నాయకులతో కలిసి అం దజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థలో పని చేస్తున్నటువంటి ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు ఇబ్బంది లకు గురవుతున్నారన్నారు. వేతనాల్లో జాప్యం చేయడం వలన ఉద్యోగులు వారి జీతాలపై ఆధారపడి ఈఎంఐలు, పాల బిల్లు, ఇంటి అద్దెలు వంటివి సమయానికి కట్టలేక మానసికంగా వేదన పడుతున్నారన్నారు. నిరంతరం విలుగునిచ్చే విద్యుత్ ఉద్యోగులు సమయానికి వేతనాలు రాక చీకటిగా పరిస్థితులు మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టీఎస్ యుఈఈయు సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ లక్ష్మీనారాయణ, డివిజన్ అధ్యక్షులు ఈ రాజయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి యం మునిలాల్ నాయక్, కార్మికులు పాల్గొన్నారు.

అషుర్ ఖానాల వద్ద భద్రతా ఏర్పాట్లు చేయాలని వినతి

నవతెలంగాణ-ధూల్‌పేట్



మొహర్రంకు అషుర్‌ఖానాల వద్ద భద్రతా ఏర్పాట్లు చేయాలనీ తెలంగాణ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ అన్నారు. మొహర్రం సంతాప దినాలు ప్రారంభం సందర్భంగా రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సంజయ్ కుమార్ జైన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. పాతబస్తీలో మొహర్రం సంతాప దినాలు షియా ఘనంగా నిర్వహిస్తారన్నారు. 19 నుండి 27 సెప్టెంబర్ వరకు 68 రోజుల పాటు కొనసాగిస్తారని తెలిపారు. పాతబస్తీలోని అషుర్ ఖానాల వద్ద, సున్నిత ప్రాం తాలలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ పోలీస్, స్పెషల్ బ్రాంచ్ పోలీస్, షీ టీమ్స్ వంటి ప్రత్యేక బలగాలతో భద్రతా ఏర్పాటు చేయాలని కోరారు.మాజీ ఐపీఎస్ మీర్ అబ్రార్ అలీ రజ్వీ తమ కమ్యూనిటీ పట్ల తనకు అనవసరమైన, సత్వర మద్దతు ఇవ్వాలని కోరారు.

దోషులను కఠినంగా శిక్షించాలి..

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

తన కారును ఢీ కొట్టి చంపడానికి ప్రయత్నించిన దోషులను శిక్షించాలని గోషామహల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు ప్రేమ్ సింగ్ రాథోడ్ నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్, సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ కిరణారేను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్‌కు వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు.



బుధవారం బంజారా హిల్స్ కేబీఆర్ పార్క్ వద్ద సీఎం కెసిఆర్ మనవడు, కేటీఆర్ తనయుడి హిమాన్షు జన్మదినాన్ని పురస్కరించుకొని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్థానిక కార్పొరేటర్‌కవితారెడ్డిలు అన్నదానం ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

మొహర్రంనకు ఏర్పాట్లు పూర్తి

- సమావేశంలో నగర కమిషనర్ సీవీ.ఆనంద్

నవతెలంగాణ-ధూల్‌పేట్



మొహర్రం సంతాపదినాల సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. రానున్న మొహర్రం సందర్భంగా సాలర్జంగ్ మ్యూజియంలో షియా ముస్లిం మత పెద్ద లు, ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. మొహర్రం సంతాప దినాలకు అషుర్ ఖానాల వద్ద, ర్యాలీ నిర్వహించే మార్గాలను తగిన ఏర్పాటు చేస్తున్నామన్నారు. సంతాప దినాలు ప్రారంభం నుండి ముగించేంతవరకు తీసుకోవాల్సిన బం దోబస్తు చర్యలు, ఏర్పాట్లు, భద్రతా, వివిధ నిర్వహణపై సంబంధిత అధికారులకు సూచించామని తెలిపారు. షియా ముస్లింలు సూచించిన సలహాలు, సూచనలు పరిగణంలోనికి తీసుకున్నామన్నారు. ఈ నెల 19న అలంలు స్థాపించి 29న 10వ రోజు నిర్వహించే సామూహిక ఊరేగింపుకు తగిన బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. 29న దీవిక అలవా నుండి బయలుదేరి కొనసాగే సామూహిక ర్యాలీకి దారి పొడవునా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు ఉన్నతాధికారులతో పాటు సౌత్ జోన్ డీసీపీ చైతన్య, అదనపు డీసీపీ, షియా ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుభాష్ రెడ్డిని విమర్శిస్తే ఊరుకోం



నవతెలంగాణ-కాప్రా

నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి ఫైర్ అయ్యారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి నాలుగేండ్లకోసారి వచ్చి గంగిరెద్దు వాళ్లలా ఎలక్షన్లు కాగానే వెళ్లిపోతారని విమర్శించారు. సుభాష్‌రెడ్డి గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి చేశారని చెప్పారు. రాజకీయ లబ్దికోసమే సుభాష్ రెడ్డిని విమర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. బంజారాహిల్స్‌లో ఉంటూ ఎన్నికలకు ముందు వచ్చి కనిపించి పోయే మీకు సుభాష్ రెడ్డిని విమర్శించే అర్హత లేదన్నారు. ఎన్నికల ముందు దొంగ బస్తీ నిద్రలు చేసే అలవాటు మీకే ఉందని ఆయన విమర్శించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు బేతాళ బాలరాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి పెద్దాపురం కుమారస్వామి, మంజుల సీతారాంరెడ్డి, దాసు, యాకయ్య, మోగులయ్య, చిన్న రావు, యాదగిరి, మట్ట గిరి, భూపతి వెంకటేష్ గుప్తా, సత్యనారాయణ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-కంటోన్మెంట్



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కేసీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని రాష్ట్ర బేవరేజ్ కార్పొరేషన్ చైర్మెన్ గజ్జల నాగేష్ అన్నారు. రేవంత్‌రెడ్డి 24గంటల విద్యుత్‌పై చేసిన వాఖ్యలకు నిరసనగా బుధవారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.

మల్కాజిగిరిలో..

నవతెలంగాణ-మల్కాజిగిరి



కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్‌పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మల్కాజిగిరి చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం రైతుబంధు, రైతుభీమా, ఉచిత విద్యుత్ వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వై. ప్రేమ్‌కుమార్, జితేంద్రనాథ్, నాయకులు పిట్టల శ్రీనివాస్, జగదీష్ గౌడ్, రాముయాదవ్, పార్టీ మీడియా ఇన్‌చార్జి గుండా నిరంజన్ తదితరులున్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం అల్వాల్ సర్కిల్ పరిధిలోని లోతుకుంట సబ్‌స్టేషన్ వద్ద కాంగ్రెస్ నాయకులు కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో దివంగత వైఎస్సార్ సీఎంగా ఉన్న సమయంలో రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిందన్నారు. ఉచిత విద్యుత్ పేటెంట్ హక్కు కాంగ్రెస్‌దేనని చెప్పారు. రేవంత్‌రెడ్డి విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై మాత్రమే మాట్లాడారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే ఉచిత విద్యుత్ ప్రారంభించిన విషయం బీఆర్ఎస్ నాయకులకు గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, అధ్యక్షులు శ్రీనివాస్, పవన్, సూర్య ప్రకాష్ రెడ్డి, సీఎల్ యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీ పాల్ రెడ్డి, సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కంటోన్మెంట్

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 24 గంటల ఉచిత విద్యుత్‌పై మాట్లాడిన వాఖ్యల్లో తప్పు లేదని కాంగ్రెస్ నాయకుడు డివి. దేవేందర్ అన్నారు. బుధవారం పికెట్ లక్ష్మీనగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం దేవేందర్ మాట్లాడుతూ..రేవంత్‌రెడ్డి మాట్లాడిన విషయంలో తప్పేమీ లేదన్నారు. వాస్తవాలను చెప్తే బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ అంటూ బోగస్ ప్రచారం

నవతెలంగాణ-కీసర



రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని బీఆర్ఎస్ బోగస్ ప్రచారం చేసుకుంటుందని టీపీసీసీ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి విమర్శించారు. రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరిస్తున్నారని పేర్కొన్నారు. బుధవారం కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ..ఏ సబ్ స్టేషన్‌కు వస్తారో రండి, నేను తీసుకుపోతా, పది గంటలకు మించి ఎక్కడా ఉచిత విద్యుత్ ఇవ్వటం లేదని నేను నిరూపిస్తా, 24 గంటలు ఇస్తున్నట్టు మీరు నిరూపిస్తారా? అని సవాల్ విసిరారు. ఉచిత కరెంట్ ఇచ్చిందే వై.ఎస్.రాజ శేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు. బీఆర్ఎస్ బోగస్ రాష్ట్ర సమితిగా మారిందన్నారు. కార్యక్రమంలో తుర్కపల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు జీ.రాజయ్య, శామీర్ పేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊరడి వెంకటేష్, మండల జనరల్ సెక్రెటరీ తలారి భారత్ కుమార్, వార్డు మెంబర్ చంద్రారెడ్డి, ఎన్ఎస్‌యూఐ నాయకులు వల్లపు కుమార్ యాదవ్, ఆర్.మహేందర్, జి. శ్రావణ్, ఎన్.మహేష్,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే రజకులకు పెద్దపీట

నవతెలంగాణ-జవహర్‌నగర్



బీఆర్ఎస్ ప్రభుత్వమే రజకులకు పెద్దపీఠ వేస్తుందని బీజేఆర్ నగర్‌రజక సంఘం అధ్యక్షుడు వడ్లకొండ కృష్ణ అన్నారు. బుధవారం కార్పొరేషన్‌లోని పాపయ్య బస్తీలో రజక సంఘం భవనానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు కులవృత్తులను పట్టించుకోలేదన్నారు. రజకులు ఆర్థికంగా, రాజకీయంగా రాణించాలని కోరారు. కార్యక్రమం లో కమిటీ సభ్యులు కనకరాజు, చంద్రపాల్, అక్కారం బలరాం ఉన్నారు.

రాంపల్లిలో యథేచ్ఛగా పార్క్ స్థలం కబ్జా..

పట్టింపులేని అధికారులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-కీసర



పార్క్ స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు, ప్రజాప్రతినిధులు చెబుతున్న క్షేత్రస్థాయిలో మాత్రం అమలు కావడం లేదు. కోటి రూపాయలు విలువ చేసే స్థలాన్ని కొందరు అక్రమార్కులు యథేచ్ఛగా కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేస్తున్న సంఘటన నాగారం మున్సిపాలిటీలోని రాంపల్లిలో చోటు చేసుకుంది. రాంపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 422లో సుమారు 500 గజాల స్థలాన్ని పార్క్ కోసం లేఔట్‌లో వదిలి పెట్టారు. ప్రధాన రోడ్డు కు కూత వేటు దూరంలో ఉన్న పార్క్ స్థలం విలువ కోటి రూపాయల పైబడి ఉండటంతో కొందరు వ్యక్తులు ఆస్థలంలో అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారు. పార్క్ స్థలాన్ని కాపాడాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. లేకపోతే జిల్లా అధికారులకు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

మహిళలు సమాజాన్ని అర్థం చేసుకోవాలి

నవతెలంగాణ-కంటోన్మెంట్

మహిళలు సమాజాన్ని అర్థం చేసుకునేందుకు చర్చ కార్యక్రమాలలో పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర ఖనిజ సంపద అభివృద్ధి సంస్థ చైర్మెన్ మన్నె క్రిశాంక్ పిలుపునిచ్చారు. పికెట్ లక్ష్మీ నగర్‌లో ఐదో షీ టాక్స్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిశాంక్ మాట్లాడుతూ.. బహుళజాతి కంపెనీలలో ఉపాధి అవకాశాలు, వ్యవస్థాపకత, స్వయం ఉపాధి మహిళా సాధికారత గురించి చైర్మెన్ కిశాంక్ మహిళలకు వివరించారు. స్వయం ఉపాధితో స్వశక్తిపై ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమానికి శ్రీలత, శైలజ, మంగ, తనుశ్రీ, శ్రీలక్ష్మి శ్వేత, మౌనిక, సాయి ప్రియతో పాటు 40 మంది యువతులు హాజరైయ్యారు.



శ్రీరామకృష్ణ నగర్ హౌసింగ్ కాలనీలో బొంతు శ్రీదేవి యాదవ్ పర్యటన



నవతెలంగాణ- కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలోని శ్రీ రామకృష్ణనగర్ హౌసింగ్‌కాలనీ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌ను కలిసి నూతన రోడ్లు, ట్రాన్స్‌ఫార్మర్, కమ్యూనిటీహాల్‌కు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. దీంతో కార్పొరేటర్ వెంటనే కాలనీలో పర్యటించి సంబంధిత అధికారులకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో శ్రీ రామకృష్ణనగర్ హౌసింగ్‌కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ యాదవ్, జనరల్ సెక్రెటరీ రమేష్, అడ్వైజర్స్ మల్లికార్జున్, రాజు, ఎల్లారావు, మోహన్‌లాల్. వైస్ ప్రెసిడెంట్ దేవరాజు, జాయింట్ సెక్రెటరీ మాగేష్, మథ్యూస్, ట్రెజరర్ నవీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణమూర్తి, సునీల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రంగారావు, సోమరెడ్డి, ప్రవీణ్, అనిల్ రెడ్డి, ప్రసాద్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి కార్పొరేటర్ పరామర్శ



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్‌రావు నగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు సందీప్ సుభాష్‌గాడ్గే కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ బుధవారం బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించింది. ఆమె వెంట అడ్వకేట్ సురేందర్, యాట భాస్కర్, సంపత్, సింగారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

నాగారం మున్సిపాల్టీ అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులో రూ.2.80 లక్షలతో డ్రయినేజీ పైపులైన్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ.. దశల వారీగా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు బోధనలు ఆదర్శం

కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్,

నవతెలంగాణ- నేరేడ్‌మెట్

ఏసుక్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శమని కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. నేరేడ్‌మెట్ స్వాగత్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. "క్రీస్తు చరిత్రలో లేడా? చరిత్రకే ఆధారమా? అనే అంశంపై బివోయూఐ తెలంగాణ జోన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఉపేంద్ర సందేశం అందించారు.



శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయం బోనాల జాతరకు ముందుండి విజయవంతం చేసినందుకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మహంకాళి ఈవో మనోహర్‌రెడ్డి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.
-నవతెలంగాణ-బేగంపేట

రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్ విజయవంతం



నవతెలంగాణ - తుర్కయాంజల్

విద్యా రంగంలోని సమస్యల పరిష్కారం కోసం బుధవారం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ తుర్కయంజాల్ మున్సిపల్ కార్యదర్శి మీసాల స్టాలిన్ అన్నారు. బందులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేట్, ప్రయివేట్ సంస్థలు ఫీజుల దందా కొనసాగిస్తున్నా.. ఇప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చే శారు. మంత్రుల ఉపసంఘం, తిరుపతిరావు కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయ కపోవడం చూస్తే ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనూకులంగా వ్యవరిస్తున్నట్లుగా ఉందన్నారు. 'మన ఊరు మనబస్తీ మనబడి' నిధులు గుత్తే దారులు తూతూ మంత్రంగా మాత్రమే పనులు జరిపార న్నారు. ఎక్కడ సరిగ్గా పాఠశాలలకు ఉపయోగ పడింది లేదన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం హామీ అందని ద్రాక్షగా మారింద న్నారు. ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపు స్తకాలు ఇంకా అందలేదన్నారు. గురు కులాలు, కేజీబీవీలు, ఇంటర్ కళాశా లలుగా అఫ్ గ్రేడ్ చేసిన కేజీబీ వీలు భవనాలు లేక అరకొర సౌకర్యా లతో అద్దె భవనాల్లో నడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశా రు. విద్యారంగంలో నెల కొన్న సమస్యలు పరిష్కారిం చాలని డిమాండ్ చేస్తూ బంద్ నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ సంతోష్, రాసనోళ్ల ప్రకాష్, అరవింద్, భాస్కర్ పాల్గొన్నారు.

బడంగ్ పేట్ :



విద్యా రంగంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ ను విజయవంతంగా నిర్వహించామని ఎస్ఎఫ్ఐ బాలాపూర్ మండల కార్యదర్శి దాసరి అరవింద్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేట్, ప్రయివేట్ సంస్థలు ఫీజుల దందా కొనసాగిస్తున్నారని ఇప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యారంగంలో నెల కొన్న సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ బంద్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు మీసాల స్టాలిన్, ఇస్లావత్ సంతోష్, రాసనోళ్ల ప్రకాష్, అరవింద్, భాస్కర్ డీవైఎఫ్ఐ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మనోజ్, అఖిల్, శివ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

హయత్ నగర్ :

ప్రభుత్వ పాఠశాల కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్ యూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా హాయత్ నగర్ లో ఉన్నపాఠశాలలు కళాశాలలు బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్, సహాయ కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రయివేటు ఫీజులు దందా కోనసాగుతున్న ఇప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. అనుమతులు లేకుండా నడుస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రభుత్వం లాలూచీ విధానానికి నిదర్శనం అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాలలో యూనిఫామ్ పాఠ్యపుస్తకాలు పంపలేదు, చదువులు చెప్పే టీచర్లు లేరు, పారిశుద్ధ్య కార్మికులు లేరు, అనేక సమస్యలతో విద్యా సంవత్సరం ప్రారంభమైన నిర్దిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదని మండి పడ్డారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న17,500 ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఉపెందర్, భాను, అరుణ్ గౌడ్, పీడీఎస్ యూ మహేష్, వరుణ్, యేశ్వంత్ శివ, పవన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



అబ్దుల్లాపూర్ మెట్

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి గుండె శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం విద్యాసంస్థల బంద్ కు ఎస్ఎఫ్ఐ పిలుపునిచింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు శివకుమార్ మాట్లాడుతూ విద్యాసంస్థలలో ఉన్నటువంటి సమస్యలను గుర్తించి ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ తో పాటు ఖాళీగా ఉన్న రూ.25వేల ఉపాధ్యయ పోస్టులను భర్తీ చేయాలని చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో విద్యాసంస్థలు దినదినంగా ఆందోళనకరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. లేని యెడల ప్రగతి భవన్ ను ముత్తడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ, సాయి, హమీద్, విజయ్, బద్రి నవీన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయం కోసం
భూమిని కేటాయించాలని వినతి

నవతెలంగాణ - బడంగ్ పేట్

రానున్న బోనాల పండుగ ఉత్సవాల కోసం మర్ల మైసమ్మ ఆలయం కోసం గుర్రంగుడలో ప్రభుత్వ అటవీ భూమిని కేటాయించాలని కోరుతూ బుధవారం మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గుర్రంగూడ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్ లు రాష్ట్ర బీజేపీ పార్టీ కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడలో మర్ల మైసమ్మ ఆలయానికి అటవీభూమి కేటాయించేలా



చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ నాయకులు, ఎస్సీ కమిషన్ సభ్యులు కె.రాములు, స్థానిక నాయకులు జక్కిడి మధుసూదన్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

'హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం'



నవతెలంగాణ- బడంగ్‌పేట్

గత ఎన్నికల హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగ విఫలమైందని బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ప్రజలకు సీఎం కేసీఆర్ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. ముఖ్యంగా డబల్ బెడ్ రూం ఇండ్లు, నిరుద్యోగ భృతి, రేషన్ కార్డులు, పింఛన్లు, గృహలక్ష్మి, కేజీ నుండి పీజీ ఉచిత విద్య తదితర వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తూ సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. నగర శివారు ప్రాంతాలను మున్సిపల్ కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసి అభివృద్ధిని పట్టించు కోకుండా చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామిడి మహేందర్ రెడ్డి, దనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉడిపి హెూటల్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ సుజాత నాయక్

నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ వద్ద శ్రీ రాఘవేంద్ర ఉడిపి హెూటల్ ను హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్, బీఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు నిర్వాహకులైన శివప్రసాద్ రెడ్డి, అరవింద్ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపార రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు. ఈ



కార్యక్రమంలో హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మమతా మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



దివంగత నటుడు శోభన్ బాబు అభిమానుల
ఆత్మీయ సమ్మేళనంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త

నవతెలంగాణ - సిటీబ్యూరో

హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో శోభన్ బాబు వీరాభిమాని చల్లగాలి (ప్రతి కంఠం) వెంకట రాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన శోభన్ బాబు అభిమానుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి అంతర్జాతీయ వైశ్య సామాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వపు చైర్మన్ ఉప్పల శ్రీనివాసగుప్త ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్థిత ప్రజ్ఞుడు పుస్తకాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వి.ప్రకాష్ , రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, మార్క్ ఫుడ్ చైర్మన్ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అరవింద శర్మ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ జన్మదిన వేడుకలను బుధవారం ఆ పార్టీ సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ, పెంబర్తి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఆర్కేపురం డివిజన్‌లోని గ్రీన్ హిల్స్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముప్పిడి లింగస్వామి గౌడ్, కొంద్ర శ్రీనివాస్, కంచర్ల శేఖర్, వల్లూరి రమేష్, వాజిద్ పటేల్, మంచుకొండ శ్రీనివాస్ గుప్తా, రమేష్ కురుమ, జహంగీర్, జావేద్ పాల్గొన్నారు.

అంతర్గత డ్రయినేజీ వ్యవస్థ అస్థవ్యస్తం
రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి

నవతెలంగాణ - వనస్థలిపురం



బీఎన్ డివిజన్ లో అంతర్గత డ్రయినేజీ వ్యవస్థ అంత అస్తవ్యస్తంగా ఉందని అర్బన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా బుధవారం బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ ఫేస్ -1, ఫేస్ -2, మెడికల్, హెల్త్ కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. కార్పొరేటర్ లచ్చిరెడ్డితో కలిసి ఆయన డివిజన్ లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎల్బీ నగర్ నియోజకవర్గ ప్రజలకు అనేక హామీలిచ్చి మోసం చేస్తున్నారన్నారు. జీహెచ్ఎంసీలో అంతర్భాగమైన బీఎన్ డివిజన్ లోని విజయపురి కాలనీ, మెడికల్ హెల్త్ కాలనీలు చిన్నపాటి వర్షానికి జలమయమై ఇళ్లలోకి నీరు వస్తున్నాయని కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉచిత మంచి నీరిస్తామని చెప్పి.. బిల్లుల మోత మోగిస్తున్నారన్నారు. బీటీ రోడ్ల నిధులు మంజూరైనా.. రోడ్లు వేయడం లేదని ఆరోపించారు. బంజారా హిల్స్, జూబిలీ హిల్స్ కట్టే టాక్స్ కన్నా ఎల్బీ నగర్లో ఎక్కువ టాక్స్ విధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వనపల్లి శ్రీనివాసరావు, విష్ణువర్ధన్ రెడ్డి,రవిశంకర్, మహేందర్ రెడ్డి, జగన్,రాజు,శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చికోటి ప్రవీణ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - సంతోషనగర్



యాకూత్ పురా నియోజకవర్గం ఐఎస్ సదన్ డివిజన్ వినాయక నగర్ పరిధిలోని గణేష్ ఆలయ చైర్మన్ చికోటి ప్రవీణ్ జన్మదిన వేడుకలను బుధవారం సామ సరస్వతి గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని ఆయనకు పూలమాలలు వేసి, శాలువతో సన్మానిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ఉచిత బస్ పాస్‌లను సద్వినియోగించుకోవాలి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సుమారు 16 ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు గత తొమ్మిదేండ్లుగా ఎమ్మెల్యే కేపి వివేకానంద్ సొంత ఖర్చులతో ఉచిత బస్ పాస్‌లను అందిస్తున్న నేపథ్యంలో బుధవారం షాపూర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉచిత బస్ పాస్‌లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బస్ పాస్ లను విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. అదే విధంగా పదవ తరగతి పూర్తైన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల, వొకేషనల్ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం 10వ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన నలుగురు విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నగదు బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డిపో మేనేజర్ విజయ్ కుమార్, హెడ్మాస్టర్ దుర్గయ్య, స్థానిక డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ - బాలానగర్

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ బుధవారం భరత్ నగర్ లో స్థానిక నాయకులు కార్యకర్తలతో కలసి రాస్తారోకో చేపట్టి నిరసిస్తూ రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను తగులబెట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కేవలం కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్తును ఎత్తివేసే ఎత్తుగడ మాత్రమేనని విమర్శించారు. గతంలో విద్యుత్ ఇవ్వకుండా రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే నని గుర్తు చేశారు. ఇప్పుడు మరోసారి తన రైతు వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ బయట పెట్టిందన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని తెలంగాణ రైతాంగం, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని కార్పొరేటర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కంచి బిక్షపతి, జనరల్ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి,కన్నయ్య, నర్సింహులు, సుధాకర్ రెడ్డి, రాజేందర్, విజయ్, వెంకటేశ్వర్లు, రామ్ రెడ్డి, సాగర్, నర్సింహ, సాయులు యాదవ్, సాంబ శివా రెడ్డి, సురేష్ నాయుడు, కర్ణాకర్, ఇమ్రాన్, శౌకత్, సలీమ్, శంకర్ గౌడ్, ఉమావతి గౌడ్, జ్యోతి గౌడ్ పాల్గొన్నారు.



మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన హనుమాన్ గౌడ్ ను బుధవారం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు గౌరారం జగన్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కలసిన వారిలో మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్,బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి పల్లె కుమార్ గౌడ్,బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాఘవరెడ్డి, మండల కార్యదర్శి మహేష్,సీనియర్ నాయకులు చింతల బాల్ రెడ్డి,శామీర్ పేట్ మండల ఆర్ఎంపీ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సాగర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ- మేడ్చల్

మురుగు నీటితో నిండిపోయిన ఎన్‌టీఆర్ నగర్ రోడ్డు

దోమలు,దుర్వాసనతో స్థానికులకు ఇబ్బందులు

నవతెలంగాణ - కూకట్ పల్లి



కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్ కాలని డివిజన్ పరిధి, ఎల్లమ్మ బండ ప్రధాన రహదారిలోని, ఎన్టీఆర్ నగర్ కమాన్ పక్క రోడ్డు చిన్న వర్షానికే, పూర్తిగా మురుగు నీటితో నిండిపోవడంతో ఎన్‌టీ నగర్‌లోని తమ ఇండ్లకు వెళ్లాలంటే పక్క రోడ్డు నుంచి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ కాలనీలో కి వేయాల్సిన సీసీ రోడ్డు సగంలో ఆపెయ్యడంతో పాటు ,అక్కడి డ్రయినేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమై డ్రయినేజీలోని మురుగు నీరు మొత్తం చిన్న పాటి వర్షానికి రోడ్డు మీద పొంగుతుందని అన్నారు. ఉరోజూ దోమలతో ,దుర్వాసనతో ,విష జ్వరాల బారిన పడి ఇబ్బందులు పడాల్సి వస్తుందని, అలాగే అక్కడి ఖాళీ స్థలాల్లో డ్రయినేజీ లైన్ మీదనే అక్రమంగా రేకుల షెడ్లు నిర్మించుకోవడం వల్ల డ్రయినేజీ వ్యవస్థ పాడైపోయిందని, ప్రభుత్వ స్థలంలోనే అక్రమ షెడ్ల ను తొలగించి, డ్రయినేజీ లైన్ మెరుగు పరిచి, సీసీ రోడ్డు పూర్తి చేసి సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజా ప్రతినిధులను, జీహెచ్‌ఎంసీ అధికారులను స్థానికులు కోరుతున్నారు.

విజయవంతంగా ముగిసిన విద్యా సంస్థల బంద్



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐక్య విద్యార్థి సంఘాల ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ , పిడిఎస్యు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ కుత్బుల్లాపూర్‌లో విజయ వంతంగా జరిగింది. షాపూర్ నగర్ ప్రభుత్వ పాఠశాల నుంచి జీడిమెట్ల చౌరస్తా వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా షాపూర్ నగర్ చౌరస్తాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షుడు ఎం చంద్రకాంత్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద మధ్యతరగతి వాళ్లకు విద్యను దూరం చేసే విధంగా విద్యా హక్కు చట్టాలు తేవడం దురదృష్టకరమన్నారు. నాణ్యమైన విద్యను పేదవాడికి అందించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. ప్రతి ఒక్క పేదవాడికి ఉచిత నిర్బంధ విద్యను రాష్ట్ర పభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో రానున్న రోజులలో ప్రభుత్వాన్ని గద్దెదించే దిశగా ఉద్యమ విద్యార్థి విధానాలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ వామపక్ష ఐక్య విద్యార్థి సంఘాల బంద్‌కు మద్దతు ప్రకటించిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని ప్రతీ ఒక్క స్కూల్ కాలేజీ యజమాన్యానికి ఎస్ఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్, కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



వార్డు కార్యాలయానికి వచ్చే అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన సేవలందించాలని కార్పొరేటర్ కొలుకుల జగన్ అధికారులకు, సిబ్బందికి సూచించారు .బుధవారం డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప సమీపంలో గల వార్డు కార్యాలయానికి స్థానిక కార్పొరేటర్ జగన్ తన సొంత నిధులతో కంప్యూటర్‌ను వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిని సునందినికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు కార్యాలయంలో అన్ని రకాల వసతులు కల్పించేలా తన వంతు కృషి చేస్తాన న్నారు. ప్రజా సమస్యలు సత్వర పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేశారని ప్రజలు త్వరగా సేవలు పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్, సీవో కిషోర్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు బింగి ఇందిరా శ్రీహరి గౌడ్, ఎస్సీ విభాగం అధ్యక్షులు చుండూరు దాను, యువజన విభాగం అధ్యక్షులు రాయి విగ్నేష్, జర్నలిస్టులు పోలేపల్లి శేషారెడ్డి, సరస్వతి నరేందర్ రాజు , నాయకులు ప్రభాకర్. లక్ష్మయ్య. వెంకటేష్ .సాయిల్ యాదవ్, మహిళా మండలి నాయకురాళ్లు ,శాంతి, జ్యోతి, ఝాన్సీ, పద్మ , సంధ్య ,బాలలక్ష్మి వార్డు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

88వ రోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పర్యటన



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం 129 డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్, నెహ్రూ నగర్‌లలో " ప్రగతి యాత్ర "లో భాగంగా 88వ రోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా పాదయాత్ర చేస్తూ పూర్తి చేసిన రోడ్లు, డ్రయినేజీ వంటి అభివద్ధి పనులు పరిశీలించారు. అదే విధంగా సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతు న్నాయో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాగా తమ బస్తీల అభివృద్ధికి నిధుల కొరత లేకుండా ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తున్న నేప థ్యంలో ప్రజలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. మిగిలి ఉన్న చిన్నపాటి పనులను ఎమ్మెల్యే దష్టికి తీసుకురాగా.. అక్కడే ఉన్న అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం అప్పల నాయుడు, డీఈఈ శిరీష, బీఆర్ఎస్ స్థానిక డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, వార్డు మెంబర్ అరుణ, సీనియర్ నాయకులు ఫెరోజ్, ముకుందం, గండయ్య, నవీన్, విఠల్, అఖిల్, దశరథ్, కిరణ్, కష్ణ, దాస్ బస్తీల వాసులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

నవతెలంగాణ-సంతోష్ నగర్



గురు తెలియని ఓ మహిళ మృతదేహం లభ్యమైన సంఘటన డబీర్ పూర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ హెచ్ ఓ జి. కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. మలక్‌పేట్ నియోజకవర్గం సౌత్ ఈస్ట్ జోన్ పరిధిలోని డివిజన్ లో గుర్తుతెలియని మహిళ (25-30) మృతదేహం కనిపించింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించగా అప్పటికే సదరు వ్యక్తి మృతిచెందినట్లుగా నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతురాలు బ్లాక్ క్రీమ్ కలర్ హాండ్స్ షర్ట్, ధరించి ఉన్నది. మృతురాలు వివరాలు తెలిసిన వ్యక్తులు, కుటుంబ సభ్యులు డబ్బీర్‌పుర పోలీస్ స్టేషన్‌లో 8712660360 సంప్రదించాలని కోరారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆస్మాన్‌గడ్ విద్యార్థులకు స్థానిక డిప్యూటీ ఈవో రాధాకృష్ణ బుధవారం బ్యాగులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగాల ప్రశాంత్ రెడ్డి అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ఎన్ఆర్ఐ అనుమాండ్ల యశస్విని రాజారాం రెడ్డి ఆర్థిక సహాయంతో వారి తండ్రి మామిడాల తిరుపతి రెడ్డి జ్ఞాపకార్థం దాదాపు 100కుపైగా బ్యాగులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా డిప్యూటీ ఈవో రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సదుపాయాలే కాకుండా సమాజంలో ఉన్న ఎన్ఆర్ఐ, ఎన్జీవోలు సహాయం అందిం చడం చాలా సంతోషకరమైనదని తెలిపారు. మరిన్ని వీలైన సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఈవో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి తిరుపతి రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీఆర్టీయూ సెక్రటరీ తిరుపతిరెడ్డి, మండల పీఆర్టీయూ అధ్యక్షులు మందడి వెంకట్ రెడ్డి, ఎస్టీయూ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు ప్రమీల, పుష్పలత, అరుణమ్మ, మోహన్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఇన్‌స్పైర్' నామినేషన్స్ అవగాహన విజయవంతం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇన్‌స్పైర్ మానక్ అవార్డ్స్ - 2023-24కి సంబంధించిన నామినేషన్స్ నమోదుపై జిల్లాలోని అన్ని యజమాన్యాల పరిధిలోని పాఠశాల ఉపాధ్యాయులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమం విజయవంతమైందని హైదరాబాద్ డీఈవో ఆర్.రోహిణి పేర్కొన్నారు. విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతియేటా ప్రతిష్టాత్మకంగా ఇన్‌స్పైర్ అవార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తాజాగా ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ నామినేషన్స్‌పై కేశవ్ మెమోరియల్ హై స్కూల్లో నగరంలోని అన్ని యజమాన్యాల పాఠశాలల ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా సైన్స్ అధికారి సి.ధర్మేందర్ రావ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 600కుపైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా డీఎస్‌వో సి.ధర్మేందర్ రావ్ మాట్లాడుతూ విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తయారు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని అన్నారు. జాతీయ స్థాయి ఇన్‌స్పైర్‌లో పాల్గొన్న విద్యార్థులకు ఐఐటీలో రిజర్వేషన్ ఉంటుందని ఆయన తెలిపారు. ఖైరతాబాద్ డిప్యూటీ ఈవో శామ్యూల్ రాజ్ మాట్లాడుతూ అన్ని పాఠశాలల నుంచి 5 నామినేషన్లు తప్పనిసరిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీఎస్‌వో జి.ప్రభాకర్, ప్లానటరీ సొసైటీ డైరెక్టర్ రఘునందన్, నవం ఫౌండేషన్ ప్రతినిధి శ్రవణ్ కుమార్, లెర్నింగ్ లింక్స్ ఫర్హానా, డాన్ బడ్స్ స్కూల్ సైన్ టీచర్ తిరుపతి రెడ్డి, పల్లె సృజనా, సుభాష్ చందర్, ప్రభుత్వ బోరబండ స్కూల్ సైన్స్ టీచర్ శ్రీనివాస్ రావ్, తెలంగాణ సైన్స్ ఫెయిర్ అకాడమీ గఫురున్నిసా పాల్గొన్నారు.

'ఎన్నికల్లో రాహుల్ గాంధీ పోటీ చేయకూడదనే బీజేపీ కుట్ర'

నవతెలంగాణ - బాలానగర్



రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న దంటూ నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు బుధవారం గాంధీ భవన్ లో నిర్వహించిన సత్యాగ్రహ దీక్షకు పీసీసీ సభ్యులు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో తరలివెళ్లారు. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాహుల్ గాంధీ పరువు నష్టం కేసులో శిక్షను నిలిపివేసేందుకు గుజరాత్ హైకోర్టు నిరాకరించడాన్ని చూస్తుంటే బీజేపీ ప్రభుత్వం వెనుక నుంచి నడిపిస్తున్నదన్నారు. రాహుల్ గాంధీ చిన్న విమర్శను పట్టుకుని బీజేపీ ప్రభుత్వం కావాలనే ఆయన పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేసి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయకుండా ఇలాంటి కక్షపూరిత చర్యలకు పాల్పడుతోందని తెలిపారు. ఏ బ్లాక్ అధ్యక్షులు పి.నాగి రెడ్డి, తూము వేణు, బాలానగర్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు షాపుద్దీన్, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, నరసింహ యాదవ్, చోటా మోయిజ్, శ్రీను, శేఖర్ గౌడ్, పాండు ముదిరాజ్ పాల్గొన్నారు.

రేపు త్రిష్య రాఘవన్ కర్ణాటక సంగీత గాన గోష్ఠి

నవతెలంగాణ-కల్చరల్

యువ ప్రతిభా ప్రోత్సాహం గా వంశీ ఇంటర్నేషనల్ ప్రముఖ మహిళా సాంస్కృతిక సంస్థ రాగ సప్త స్వరం తో కలసి ఈ నెల 14 న శ్రీత్యాగరాయ గాన సభలోని కళా సుబ్బారావు కళా వేదిక పై యువ గాయని త్రిష్య రాఘవన్ కర్ణాటక సంగీత గాన గోష్ఠి నిర్వహిస్తున్నట్లు వంశీ రామరాజు, రాజ్య లక్ష్మి తెలిపారు.దేశానికి చెందిన త్రిష్య అమెరికా పౌరసత్వం తో అక్కడి ఉత్తర కరోలినా లో విద్య అభ్యసిస్తూ సంప్రదాయం పట్ల మక్కువతో ప్రమీల రాణి శిక్షణ లో శాస్త్రీయ సంగీతం నేర్చు కొంటున్నారు. ఆమె తల్లిదండ్రులు సమంత రాఘవన్ శ్రీనివాస్ రాఘవన్ లు సంగీత అభిమానులు. ఆనాటి కార్యక్రమంలో అతిథులు గా ప్రముఖులు వాయులీన కళా కారుడు అశోక్ గురజాలే,గాయని శ్రీనిధి తిరుమల పాల్గొంటారని వారు తెలిపారు



ఇండస్ట్రియల్ సర్వీసెస్ ను ప్రారంభించిన శంభీపూర్ క్రిష్ణ.

నవతెలంగాణ-దుండిగల్

గుమ్మడిదల మండలం దోమడుగులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం అండ్ టీ ఇంజనీరింగ్ , ఇండస్ట్రియల్ సర్వీసెస్ ను స్థానిక సర్పంచ్ రాజశేఖర్ తో కలిసి ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కౌన్సిలర్ భారత్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు మురళి, వార్డు మెంబర్ శ్రీనివాస్, నాయకులు రమ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శామీర్ పేట హనుమంత్ రావు, రంజిత్ రెడ్డి, ప్రేమ కుమార్, బాలకృష్ణ, విష్ణు యాదవ్, సుంకరి సాయి ప్రతాప్, రవి, రహత్, రాజు, నవీన్, పద్మారావు, శ్రీపాల్, బుంటీ, జైపాల్, స్వామి, యజమానులు మధుసూధన్ పాల్గొన్నారు

ఘనంగా రాజ్ కుమార్ ,సాయిలు యాదవ్‌ల జన్మదిన వేడుకలు..



నవతెలంగా-జగద్గిరిగుట్ట.

జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరి నగర్ కు చెందిన బిఆర్ఎస్ నాయకులు కోడిపాక రాజ్ కుమార్, (ఆర్టిస్ట్) న్యూ రాజీవ్ గాంధీ నగర్ కు చెందిన నల్ల సాయిలు యాదవ్, ల జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు మగ్దూం నగర్ లోని పోచమ్మ ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బిఆర్ఎస్ యువజన నాయకులు కొలుకుల జైహింద్ ఆధ్వర్యంలో ఇరువురు నాయకులను శాలువాతో సన్మానిస్తూ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు నిలిగొండ లక్ష్మణ్, రాయి రాజేష్ ,వినోద్ కుమార్, చిన్నా, మైలారం రాజు, సిపిఐ నాయకులు కత్తుల దుర్గయ్య, జర్నలిస్టులు పి. శేషారెడ్డి,యస్. నరేందర్ రాజు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



● గ్యార పాండు, పైళ్ల గణపత్ రెడ్డి

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు, యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కార్మిక నాయకులు సమ్మెలో పాల్గొన్న వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు గత కొన్ని రోజులుగా చేస్తున్న సమ్మె న్యాయ బద్ధమైందని,సమ్మె చేయవద్దని కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు బెదిరిస్తున్నట్లు తెలిసిందని అన్నారు. అలాంటి బెదిరింపులు ఉంటే మానుకోవాలని సూచించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో స్థానిక సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు చొరవ చూపాలని కోరారు. గ్రామపంచాయతీలకు తలమానికగా మారిన కార్మికుల పట్ల వివేక్షతను చూపొద్దని హితవు పలికారు. కొందరు అధికారులు కార్మికులను బెదిరిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని దీనిని మేము కండిస్తున్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం ఈశ్వర్, రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, సిఐటియు జిల్లా నాయకులు ప్రభాకర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన కాలనీ సభ్యులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



నాదరుగుల్ గ్రామం, బాలాపూర్ మండలం , బాదంగ్ పెట్ మున్సిపల్ కమిషనర్ పరిధి లోని సర్వే నెం. 68,69 పార్ట్ 79, 80 మర్రి లక్ష్మమ్మ కాలనీ లేఔట్ 58 ఎకరాలలో 690 ప్లాట్లు 41 సంవత్సరాల కింద అన్ని పర్మిషన్‌లతో ఏర్పడినది. దానిలో భాగంగా హై టెన్షన్ పోల్స్ కి ఇరువైపులా 60 ఫీట్స్ రోడ్స్ ఉంది. అటువంటి రోడ్ కొంత ఆక్రమిస్తే మున్సిపల్ అధికారులు వచ్చి మార్కింగ్ చేసి పాతిన బోర్డ్‌ను కూడా 24 గంటల లోపే ధ్వంసం చేశారని తెలిసింది. ఈ మేరకు రోడ్డును పునరుధరింప చేయాల్సిందిగా మున్సిపల్ కమిషనర్‌ను కాలనీ సంఘం కలిసి కోరారు. ఆక్రమణ దారుల పైన తక్షణమే చట్ట ప్రకారం శిక్షించాల్సిందిగా కోరారు.

నూతన బస్సును ప్రారంభించిన చైర్ పర్సన్ క్రిష్ణవేణి క్రిష్ణ



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మునిసిపాలిటీలోని మల్లంపేటలో బుధవారం గండిమైసమ్మ చౌరస్తకు నూతన బస్సు సౌకర్యంను దుండిగల్ పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి 30 నిమిషాలకు మల్లంపేట్ నుండి గండిమైసమ్మకు వయా బౌరంపేట్, శంభీపూర్ తిరిగి గండిమైసమ్మ నుండి అప్పా జంక్షన్ కు వయా శంభీపూర్, బౌరంపేట్, మల్లంపెట్, బాచుపల్లికి బస్సు ఉంటాయని తెలిపారు. ప్రజలు, విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మా రావు, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, అనంత స్వామి, సీనియర్ నాయకులు ఎంబరి ఆంజనేయులు, శామీర్ పేట హనుమంత్ రావు, పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, మాజీ ఉప సర్పంచ్ అమరేందర్, మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్లు శామీర్ పేట రంగయ్య, శివ యాదవ్, నాయకులు ఉట్ల లక్ష్మి నారాయణ, గణేష్, నరహరి, శామీర్ పేట ప్రకాష్, కోటి, నందు, క్రిష్ణ, సంగోల్ల సత్తయ్య, ఆకుల అశోక్, హెచ్.సి.యూ డిపో మేనేజర్ శంకర్ రావు, ఇంఛార్జి స్నేహలత, అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు..

కాంగ్రెస్‌కు ఆదరణతో బీఆర్ఎస్‌కు భయం పట్టుకుంది

నవతెలంగాణ - బాలానగర్

రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా "సత్యాగ్రహ దీక్ష" పిలుపును నీరుగార్చాలని, ఉచిత విద్యుత్ పైకి దృష్టి మరల్చాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరిస్తూ అబద్ధపు ప్రచారానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో సబ్ స్టేషన్ల ముందు కేసీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేయాల్సిందిగా కాంగ్రెస్ శ్రేణులకు టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొంపల్లి జయభేరి పార్క్ లోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు నిరసనగా కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా కొంపల్లి కౌన్సిలర్ కందాడి జ్యోత్స్నా శివా రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ కొనుగోలులో అవినీతిపై రేవంత్ రెడ్డి మాట్లాడితే దానిని వక్రీకరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ చూసి బీఆర్ఎస్‌కు భయంపట్టుకుందన్నారు. రైతులకు 24 గంటల



విద్యుత్, అన్ని పంటలకు మద్దతు ధర ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని తెలిపారు. మోడీ తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలకు మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్ కు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని జ్యోత్స్నా శివా రెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కావలి గోపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందాడి సుదర్శన్ రెడ్డి, శివ కుమార్, జయభేరి గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, కావాలి గోపాల్, డప్పు నరేందర్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, ప్రజలు, పార్టీ శ్రేణులు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నవతెలంగాణ-దుండిగల్

'పాఠశాలలు, కళాశాలల బంద్ సంపూర్ణం'

నవతెలంగాణ- చైతన్యపురి

వామపక్ష విద్యార్థి సంఘాల ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బంద్ సంపూర్ణంగా జరిగిందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గ్యార క్రాంతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్, ఏఐఎస్ఎఫ్ సరూర్‌నగర్ మండల కార్యదర్శి వినోద్‌లు తెలిపారు. ఈ మేరకు బుధవారం వారు మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలలు, కలశాలలు ముందుగానే బంద్‌కు సహరించాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలని , బుక్స్ పేరుతో వేలకు వేలు ఫీజులు వసూళ్లు చేస్తున్న నిర్మాణ లోపాలు ఉన్న వాటికి పరిమిషన్లు ఇస్తున్న లంచగొండి డీఈఓ, ఎంఈఓ అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోక పోవటం సిగ్గు చేటని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 4500కోట్ల ఫీజు రీయింబర్స్ విడుదల చేయాలనీ, బీటెక్ కళాశాలల దోపిడీ లక్షలకు లక్షలుగా అడ్డు అదుపు లేకుండా పోయిందని వారిపై చర్య తీసుకునే అధికారులు లేరన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, రాజేష్, శివాజీ, అశోక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నవదుర్గ అమ్మవారి మండల పూజలు

రూ. లక్ష యాభై వేలు విరాళం అందజేసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట.



జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్ , సీసాల బస్తీ లో బుధవారం నవదుర్గ అమ్మవారి (41 రోజులు) మండల పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ కొలుకుల జగన్ దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా శాసనమండలి విప్ , ఎమ్మెల్సీ, శంబిపూర్ రాజు అందజేసిన రూ. 1,50,000 (ఒక లక్ష యాభై వేలు) విరాళాన్ని కార్పొరేటర్ ఆలయ ప్రధానార్చకులు శ్రీకాంతాచార్యులు, కమిటీకి అందజేశారు. ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు కు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ వారికి కార్పొరేటర్ కతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ యువజన నాయకులు కొలుకుల జైహింద్ మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులతో డివిజన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కొలుకుల లక్ష్మి ,కొలుకుల శశికళ, కొలుకుల జ్యోతి, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్. కోశాధికారి పోలేపల్లి శేషారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సరస్వతి నరేందర్ రాజు, సహాయ అర్చకులు రాఘవేంద్ర ,నాయకులు సత్తిరెడ్డి. సునీల్ రెడ్డి, కిరణ్ చారి, సాయిబాబా, మైలారం రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కనకా రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - కూకట్ పల్లి..

భారత రాష్ట్ర సమితి కూకట్ పల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి మొగుళ్ల కనకా రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం పార్టీ నేతల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో పాపిరెడ్డినగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్ నాయకులు గడ్డం రాజేశ్వర్ రెడ్డి, చర్ల రామకృష్ణా రెడ్డి, యాదగిరి మెస్త్రి, నర్సిరెడ్డి, శేఖర్ రెడ్డి, ముత్యం వెంకట్ రెడ్డి, శరత్ రెడ్డి , నాయుడు, వెంకట్ రెడ్డి, తిరుపతి రెడ్డి, శంకర్ రెడ్డి, రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



శాకంబరీ అవతారంలో ఉప్పుగూడ మహంకాళి అమ్మవారు



నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

ఆషాడమాస 74వ వార్షిక బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం ఉప్పుగూడ శ్రీ మహంకాళి మాతేశ్వరిని శాకంబరి దేవి అలంకారంలో అలంకరించారు. ఈ కార్యక్రమానికి మాజీ తెలంగాణ కౌన్సిల్ చైర్మన్ కనకమామిడి స్వామి గౌడ్ , అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డా. సౌమ్య మిశ్రా ఐపీఎస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీజేపీ నాయకురాలు కీర్తి రెడ్డి జూటూరు ఇతర పుర ప్రముఖులు విచ్చేసారు.ఆలయ అధ్యక్షులు జనగామ మధుసూదన్ గౌడ్ ప్రముఖులకు శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి కీర్తి నరేందర్ ముదిరాజ్ , ఆలయ ప్రతినిధులు చంద్రమోహన్, సుభాష్, శివకుమార్, సతీష్, బాబురావు, భవాని శంకర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని వినాయక నగర్ ఎంపీపీఎస్ ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న 58 మంది పేద విద్యార్థులకు ఒక జత బూట్లు, రెండు జతల సాక్స్ లను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నదీమ్ రాయ్ పాఠశాల హెడ్మాస్టర్ రవీందర్ తో కలిసి బుధవారం పంపిణీ చేశారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- హైదరాబాద్ అడిషనల్ కలెక్టర్‌కు ఆర్టీసీ జేఏసీ వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆర్టీసీ జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ అడిషనల్ కలెక్టర్ ఎం. వెంకటేశ్వర్లుకు ఆర్టీసీ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్(ఏఐటీయూసీ), స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ), బహుజన కార్మిక యూనియన్ ప్రతినిధుల బృందం అందజేసింది. ఆర్టీసీలో గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు జరపాలని కోరింది. సర్వీస్‌లో ఉండి చనిపోయిన, మెడికల్ అన్‌ఫిట్ అయిన ఉద్యోగుల పిల్లలకు రెగ్యులర్ ప్రతిపాదికన ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేసింది. ప్రయాణికుల అవసరాలకు సరిపడా బస్సుల సంఖ్యను పెంచాలని కోరింది. వేతన సవరణ చేయాలని డిమాండ్ చేసింది. ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన రూ.3700 కోట్లను యాజమాన్యం వాడుకున్నదనీ, ప్రభుత్వ నుంచి ఆర్టీసీకి ఆర్థిక సహాయం అందట్లేదని తెలిపింది. కొత్త బస్సులు కొనడం లేదనీ, ప్రయివేట్ బస్సుల అక్రమ రవాణా పెరిగిపోయిందని పేర్కొంది. పర్మిట్ లేకుండ అక్రమంగా తిరుగుతున్న తెల్లనెంబర్ ప్లేట్ కార్లను నియంత్రించాలని డిమాండ్‌చేసింది. టూరిస్ట్ పర్మిట్ గైడ్ లైన్స్‌లో విద్యుత్ బస్సులకు ఫీజు లేకుండా పర్మిట్ ఇచ్చే నిబంధనలను రద్దు చేయాలని కోరింది. ఈ సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరింది. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మెన్ రాజిరెడ్డి, నాయకులు బి.జక్రయ్య, ఎ.జయ, టీఎస్‌రెడ్డి, కుపిన్, ఆర్.కిషన్ గౌడ్, పర్వతాలు, శంకర్, జి.ముత్యాలు, ప్రకాష్, దశరథ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

- మంత్రి సత్యవతికి టీఏజీఎస్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) గిరిజనశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను కోరింది. ఈ మేరకు బుధవారం టీఏజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ మిడియం బాబురావు, రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సంఘం రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్, ఎస్.కృష్ణారెడ్డిలు మంత్రికి వినతిపత్రం సమర్పించారు. ఈ ఏడాది మే 5, 6 తేదీల్లో టీఏజీఎస్ రాష్ట్ర మూడో మహాసభలు భద్రాచలం పట్టణంలో జరిగాయని వారు ఈ సందర్భంగా ఆమెకు తెలిపారు. ఈ సభల్లో రాష్ట్రంలోని గిరిజన తెగల సమస్యలు-పరిష్కారానికి చేయాల్సిన కృషిని గురించి చర్చించి 14 తీర్మానాలను ఆమోదించినట్టు చెప్పారు. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. 'దరఖాస్తు చేసిన పోడు సాగుదారులందరికి సర్వే చేసి హక్కు పత్రాలు వెంటనే జారీ చేయాలి. ఆదివాసుల భూమి, ఉపాధి, సంస్కృతి, పరిరక్షణ కోసం 1/70, పిసా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. గర్తించిన ప్రతి ఆదివాసీ కుటుంబానికి అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వాలి. ఆహార భద్రత కల్పించాలి. ప్రతి గిరిజన గూడేనికి మెరుగైన వైద్య, ఆరోగ్య సదుపాయాలు కల్పించాలి. ప్రతి జిల్లాకు ఒక ఐటీడీఏ ఏర్పాటు చేయాలి. గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి. ఆదివాసీలకు మాతృభాషలోనే ప్రాథమిక విద్యనందించాలి. ఏజెన్సీలోని అన్ని పాఠశాలల్లో శిక్షణ పొందిన వాలంటీర్లను (బోధకులను) నియమించాలి.... ' అనే ప్రధాన డిమాండ్లను వారు మంత్రికి అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

16న ఇంజినీరింగ్ తొలివిడత సీట్ల కేటాయింపు

- ముగిసిన వెబ్‌ఆప్షన్ల నమోదు ప్రక్రియ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న కౌన్సెలింగ్ ప్రక్రియలో వెబ్‌ఆప్షన్ల నమోదు గడువు బుధవారంతో ముగిసింది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎంసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు 75,172 మంది వెబ్‌ఆప్షన్లు నమోదు చేశారని వివరించారు. వారు 49,42,005 ఆప్షన్లు నమోదు చేశారని తెలిపారు. ఒక అభ్యర్థి అత్యధికంగా 1,109 ఆప్షన్లను సమర్పించారని పేర్కొన్నారు. ఈనెల 16న ఇంజినీరింగ్ ప్రవేశాల కౌన్సెలింగ్‌లో తొలివిడత సీట్లు కేటాయిస్తామని తెలిపారు. రాష్ట్రంలో 155 ఇంజినీరింగ్ కాలేజీల్లో 1,07,039 సీట్లున్నాయి. వాటిలో కన్వీనర్ కోటాలో 76,359 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

ఢిల్లీ అల్లర్ల కేసులో తాహిర్ హుస్సేన్‌కు బెయిల్



న్యూఢిల్లీ : మూడేండ్ల క్రితం దేశరాజధాని ఢిల్లీలో చోటు చేసుకున్న అల్లర్లతో సంబంధం ఉన్న ఆప్ కౌన్సిలర్ తాహిర్ హుస్సేన్‌కు ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఐదు కేసులలో కోర్టు ఆయనకు బెయిల్ ఇచ్చింది. అయితే, ఆయనకు బెయిల్ లభించినప్పటికీ ఇదే ఢిల్లీ అల్లర్లకు సంబంధించిన ఇతర కేసులలో తాహిర్ హుస్సేన్ జైలులోనే ఉండనున్నారు. 2020, ఫిబ్రవరి 23 నుంచి 26 మధ్య ఈశాన్య ఢిల్లీలో మత హింస చెలరేగిన విషయం విదితమే. ఆ సమయంలో కేంద్రం తీసుకొచ్చిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) విషయంలో.. సదరు చట్టానికి మద్దతిస్తున్న వారు, దానిని వ్యతిరేకిస్తున్నవారి మధ్య చోటు చేసుకున్న గొడవే ఈ మత ఘర్షణలకు దారి తీసింది.

హైదరాబాద్ చెత్తలో దొరికిన 'సెర్చ్ ', 'అన్‌లాక్' మరియు 'డౌన్‌లోడ్' బటన్లు

నవతెలంగాణ - హైదరాబాద్

నవాబుల నగరం హైదరాబాద్‌లో పాట్నీ మరియు రాణిజంగ్ చుట్టూ ఉన్న అనేక పబ్లిక్ చెత్త కుండీల వద్ద వదిలివేయబడ్డ 'డౌన్‌లోడ్', 'అన్‌లాక్' మరియు 'సెర్చ్' యొక్క బటన్‌లు కనిపిస్తున్నాయి. ఇవి మన దైనందిన జీవితాలపై పెరుగుతున్న డిజిటల్ టెక్నాలజీ యొక్క ప్రభావం గురించి చమత్కారమైన ప్రశ్నలనూ లేవనెత్తుతున్నాయి. ఐటీ నగరం బెంగళూరులో ఇలాంటి ఘటనే చోటుచేసుకున్న రెండు రోజుల తర్వాత ఇది హైదరాబాద్ నగరంలో కనిపించింది. చెత్త డంప్‌ల వద్ద కనిపించిన ఈ బటన్‌ల సమ్మేళనం సామాజిక మాధ్యమ వేదికలలో విపరీతమైన చర్చలతో సందడి చేయడానికి దారితీసింది, ఈ విచిత్రమైన బటన్‌ల ప్రాముఖ్యత మరియు అర్థానికి సంబంధించి వ్యక్తులు తమ ఆలోచనలు మరియు ఊహాగానాలను సామాజిక మాధ్యమాలలో పంచుకున్నారు. ఇంటర్నెట్ మరియు మొబైల్ టెక్నాలజీ ప్రపంచంలో 'డౌన్‌లోడ్', 'అన్‌లాక్' మరియు 'సెర్చ్' వంటి పదాలు అంతర్భాగంగా మారాయన్నది నిజం. హైదరాబాద్‌లోని ప్రజలు ఈ రహస్యం తెలుసుకోవటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్న సమయంలో, అసాధారణమైన రీతిలో బటన్ల అమరిక ఉత్సుకతను రేకెత్తించింది. డిజిటల్ ప్రపంచం నుండి డిటాక్స్ చేయడానికి కొత్త మార్గం ఏదైనా వుంది అని దీని అర్థమా? హైదరాబాద్ యొక్క చమత్కార ప్రణాళిక ఆసక్తిని సృష్టించింది, సంభాషణలను రేకెత్తించింది, నగరం మరియు దేశం మొత్తం మీద సాంకేతికత యొక్క భవిష్యత్తు గురించి ఊహాగానాలకు తెరతీసింది.

ఈనెల 22-24 వరకు వారణాసిలో అతిపెద్ద అంతర్జాతీయ దేవాలయాల కన్వెన్షన్, ఎక్స్ పోర్

నవతెలంగాణ - హైదరాబాద్

అంతర్జాతీయ దేవాలయాల కన్వెన్షన్, ఎక్స్ పో ప్రపంచంలోని పురాతన నగరమైన వారణాసిలోని రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్లో ఈనెల 22 నుండి 24 వరకు నిర్వహించబడుతుంది. టెంపుల్ కనెక్ట్ (ఇండియా) ద్వారా అభివృద్ధి చేయబడిన ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేవాలయాల నిర్వహణ కు అంకితం చేయబడిన ప్రపంచంలోని మొట్టమొదటి ఈవెంట్. ఆలయ ఆవరణ వ్యవస్థల పాలన, నిర్వహణ, కార్యకలాపాలను పెంపొందిం చడం, సాధికారత కల్పించడంపై ఇది దృష్టి సారిస్తుంది. జైన ధర్మశాలలు, ప్రముఖ భక్తి ధార్మిక సంస్థలు, యునైటెడ్ కింగ్డమ్లోని హిందూ దేవాలయాల సంఘాలు, ఇస్కాన్ దేవాల యాలు, అన్న క్షేత్ర నిర్వాహకులు, వివిధ యాత్రి కుల ప్రదేశాల పురోహిత్ మహాసంఘాలు, తీర్థయాత్ర ప్రమోషన్ బోర్డుల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారు డాక్టర్ మోహన్ భగవత్ (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్ సంఘచాలక్) సదస్సును ప్రారంభిస్తా రు. ఈసందర్భంగా టెంపుల్ కనెక్ట్, ఐటీసీఎక్స్ వ్యవస్థాపకుడు గిరీష్ కులకర్ణి మాట్లాడుతూ... భక్తి విధిలో ముందంజగా టెంపుల్ కనెక్ట్ అనేది ఒక ప్రార్థనా స్థలంలో భక్తుని అనుభవాన్ని మెరుగుపరచడానికి కట్టుబడి ఉంద న్నారు. విశ్వాసం ద్వారా ప్రజలను ఆకర్షించే పవిత్ర భూమికి సంబంధించి అది సజావుగా పనిచేయడం అత్యవసరమన్నారు. క్యూలో విశ్రాంతి తీసుకోవడానికి ప్రతి విరామంలో బెంచీలు, తాగునీటి సదుపాయం, భక్తులు ఆవరణలోకి ప్రవేశించిన క్షణం నుండి వారి అనుభవాన్ని చూసుకునే వ్యవస్థీకృత వ్యవస్థ చాలా కీలకమన్నారు. ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో 2023 చైర్మన్, లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు అండ్ మహారాష్ట్ర ప్రభుత్వ శాసన మండలి హక్కుల ఉల్లంఘన కమిటీ చైర్మన్ ప్రసాద్ లాడ్ మాట్లాడుతూ... ఐటిసిఎక్స్ ఆలయ పర్యా వరణ వ్యవస్థను బలోపేతం చేయ డానికి, సాధికారత కల్పించడానికి గాఢమైన ప్రయత్నమన్నారు. ఇది . పురాత న పర్యావరణ వ్యవస్థలలో ఒకటన్నారు. కన్వెన్షన్, దాని మొట్టమొదటి ఎడి షన్లో, అటువంటి స్థాయిలో, అందరినీ ఆకర్షించేలా నిర్వహించడం. నిజంగా విశేషమన్నారు. షో డైరెక్టర్ అండ్ కో-క్యూరేటర్ మేఘా ఘోష్ మాట్లాడుతూ... ఆలయ నిర్వహణ కోసం ఒక ఫోరమ్ను రూపొందించడానికి ఎవరూ ప్రయత్నించలేదు, కానీ ఎల్లప్పుడూ మొదటగా ఒక కార్యక్రమం జరగాల్సి ఉంటు ందన్నారు. ఈ కన్వెన్షన్ మన గొప్ప ఆలయ వారసత్వంపై జాతీయ గర్వకారణ భావాన్ని తెరపైకి తెస్తుందన్నారు.

ఆరోగ్య తెలంగాణే లక్ష్యం

- ఎఫ్‌టీసీసీఐ హెల్త్‌కేర్ అవార్డు ప్రదానోత్సవంలో సీఎం ముఖ్యసలహాదారులు సోమేష్‌కుమార్
- విజన్-2030 డాక్యుమెంట్ విడుదల



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'సాధారణంగా ఇలాంటి డాక్యుమెంట్లను ప్రభుత్వాలు విడుదల చేస్తాయి. కానీ పరిశ్రమల రంగానికి చెందిన ఎఫ్‌టీసీసీఐ బాధ్యత తీసుకుని విజన్-2030 డాక్యుమెంట్‌ను విడుదల చేయడం శుభాపరిణామం. వైద్యారోగ్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నది. ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా వినూత్న పథకాలను అమలు చేస్తున్నాం' అనిసీఎం ముఖ్యసలహాదారులు సోమేష్‌కుమార్ అన్నారు. ఎఫ్‌టీసీసీఐ ఆధ్వర్యంలో 'క్వాలిటీ అండ్ అఫర్డబుల్ హెల్త్ ఫర్ ఆల్ ఇన్ తెలంగాణ' నినాదంతో రూపొందించిన విజన్-2030 డాక్యుమెంట్‌ను సోమేష్‌కుమార్ బుధవారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. హెల్త్‌కేర్ రంగంలో ఉత్తమ సేవలందించిన సంస్థలు, డాక్టర్లకు ఈ సందర్భంగా అవార్డులను అందజేశారు. అనంతరం సోమేష్‌కుమార్ మాట్లాడుతూ హెల్త్‌కేర్ రంగంలో శిక్షణ పొందిన, అనుభవజ్ఞులైన డాక్టర్లను అందిస్తున్నామని, అందులో భాగంగానే ప్రభుత్వం జిల్లాకో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసిందని చెప్పారు. ఎంబీబీఎస్ సీట్లను 2800 నుంచి 8500కు పెంచిందన్నారు. తెలంగాణలో ఎనిమిది ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్‌లో 134 మెడికల్ టెస్ట్‌లను ఉచితంగా చేస్తున్నారని వివరించారు. 18ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగుల సహాయకులకు మూడు పూటల భోజన సౌకర్యాన్ని సర్కార్ కల్పించిందన్నారు.ఎల్వీ ప్రసాద్‌కంటి ఆస్పత్రి వ్యవస్థాపకులు డాక్టర్ జీఎన్ రావు మాట్లాడుతూ యూనివర్సల్ హెల్త్ కేర్ అనేది ప్రపంచంలో ప్రతి దేశం కల అని, కానీ కొన్ని దేశాలు మాత్రమే ఆ దశకు చేరుకున్నాయని తెలిపారు. మన దేశంలో ప్రాథమిక ఆరోగ్యంపై ఒత్తిడి ప్రభావం తీవ్రంగా ఉందన్నారు. ఆస్కీ డీన్ సుబోధ్ కందాముతాన్ మాట్లాడుతూ హెల్త్ కేర్ రంగానికి హైదరాబాద్ ముఖ్య కేంద్రంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షులు అనిల్ అగర్వాల్, హెల్త్‌కమిటీ చైర్మెన్ శేఖర్ అగర్వాల్, ఉపాధ్యక్షులు మీలా జయదేవ్, సీఈఓ ఖ్యాతి నరవాణే, విజన్ డాక్యుమెంట్ చైర్మెన్ ద్వారకాంతరెడ్డి, డాక్టర్ సంజన తదితరులు పాల్గొన్నారు.

అన్ని పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు

- హైకోర్టుకు చెప్పిన రాష్ట్రం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని అన్ని పోలీసు స్టేషన్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. రాష్ట్రంలో 774 పోలీసు స్టేషన్లకుగాను ఇప్పటి వరకు 399 స్టేషన్లలో ఏర్పాటు చేశామని తెలిపింది. ఇంకా 103 స్టేషన్లలో ఏర్పాటు చేయాలని, అనుమతిచ్చినట్టు చెప్పింది. ఇదే అంశంపై సుప్రీంకోర్టు విచారణ చేస్తోందని తెలియజేసింది. ఈ వివరాలను నమోదు చేసుకున్న హైకోర్టు ఇక్కడి పిల్‌పై విచారణను ముగించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీలతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 780 పోలీసు స్టేషన్లలో 40 శాతం సీసీ కెమెరాలు నగరంలోనే ఏర్పాటు జరిగింది. నగరంలో 10,507 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా అందులో 4,402 పని చేయడం లేదు. తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ మెజర్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్-2013 ప్రకారం సీసీ కెమెరాల ఫుటేజీ 30 రోజులు రికార్డింగ్ అవసరమయ్యే ఏర్పాటు చేయాలి. వీటిని ఏర్పాటు చేస్తే లాకప్‌డెత్‌లు తగ్గుతాయి. ప్రజలు కూడా నిర్భయంగా పోలీసు స్టేషన్లకు వెళతారు... అని లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ తరపు న్యాయవాది ఎం.రూపేందర్ వాదనలు వినిపిస్తూ పోలీసు స్టేషన్లలో సీసీ కెమెరాలకు సంబంధించిన అంశాన్ని సుప్రీంకోర్టు విచారిస్తోందని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. దీనిపై నివేదిక సుప్రీంకోర్టు సమర్పించినట్టు తెలిపారు. సుప్రీంకోర్టు ఈ నెల 28న విచారణ చేయనుందన్నారు. ఈ వాదనలను పరిగనణలోకి తీసుకున్న హైకోర్టు పిల్‌పై విచారణ ముగించింది.

ఆదివారంనాడు కూల్చివేతలా?:హైకోర్టు ఆగ్రహం

ఆదివారం ఎలాంటి కూల్చివేతలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు కచ్చితమైన ఆదేశాలిచ్చినప్పటికీ జీహెచ్ఎంసీ కూల్చివేత చర్యలకు పాల్పడడంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. తమ ముందున్న పిటిషనర్‌కు చెందిన నిర్మాణాలు కూల్చివేయవద్దన్న మధ్యంతర ఉత్తర్వులు ఉన్నప్పటికీ కూల్చివేత చర్యలకు పాల్పడటంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. విచారణకు స్వయంగా హాజరుకావాలని ఆదేశించినా అధికారులు లెక్కలేకుండా వ్యవహరించడంపై నిప్పులు చెరిగింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని కోర్టు ఆదేశించినా జీహెచ్ఎంసీ అధికారులు తమ డెక్కన్ కిచెన్‌ను కూల్చివేశారంటూ జూబ్లీహిల్స్ ఫిల్మ్‌నగర్‌లో డబ్ల్యూ3 హాస్పిటాలిటీ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ హైకోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసింది. దీనిని జస్టిస్ కె.లలిత విచారణ చేపట్టిన సందర్భంగా పైవిధంగా ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గత విచారణ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేశ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ రవితేజ, అసిస్టెంట్ టౌన్ ప్లానర్ రాజ్‌కుమార్ స్వయంగా హాజరుకావాలని ఆదేశిస్తే.. విచారణకు రవితేజ, రాజ్‌కుమార్ మాత్రమే హాజరయ్యారు. లోకేశ్‌కుమార్ మాత్రం అత్యవసర సమావేశం కారణంగా రావడం లేదని తెలిపారు. దీనిపై న్యాయమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అంత అత్యవసరంగా ఆదివారం కూల్చివేయాల్సిన అవసరం ఏముంది?. సెలవు రోజుల్లో ఎలాంటి కూల్చివేతలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నాయి కదా. ప్రతివాదులందరూ కోర్టు ధిక్కరణ ఎదుర్కోవాల్సిందే. తదుపరి విచారణకు లోకేశ్‌కుమార్, బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్‌తోపాటు ప్రతివాదులందరూ హాజరుకావాల్సిందే. కూల్చివేతకు సంబంధించి అనుసరించిన నివేదికను అందజేయాలి' అని ఆదేశించిన న్యాయమూర్తి.. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేశారు

తుది తీర్పుకు లోబడే ఆ సీట్ల భర్తీ : హైకోర్టు

ఎంబీబీఎస్ మెడికల్, డెంటల్ కన్వీనర్ కోటా సీట్లను ఏపీ విద్యార్థులకు ఇవ్వరాదని మొత్తం సీట్లను తెలంగాణ విద్యార్థులకే చెందుతాయని పేర్కొంటూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 72ను సవాల్ చేసిన కేసులో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడకు చెందిన సాయి సిరిలోచన, మరో ఇద్దరు విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలీ, జస్టిస్ ఎన్.రాజేశ్వర్‌రావులతో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం విచారించింది. వారిద్దరి అప్లికేషన్లను అనుమతించాలనీ, కౌన్సెలింగ్‌కు అనుమతించాలనీ, అయితే, అడ్మిషన్లు తాము చెప్పే తుది తీర్పునకు అనుగుణంగా ఉంటాయని మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 3న జారీ చేసిన జీవో 72పై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. రాష్ట్ర విభజన తర్వాత 15 శాతం సీట్లను తెలుగు రాష్ట్రాల విద్యార్థులను ఎంపిక చేయాలని చట్టం స్పష్టం చేస్తోందని పిటిషనర్ వాదన. జాతీయ స్థాయిలో 15 శాతం సీట్లు కేటాయించాక మళ్లీ విడిగా ఏపీ విద్యార్థులకు ఎందుకు కేటాయింపు ఉండాలని హైకోర్టు వివరణ అడిగింది. ప్రభుత్వం తరపున ఏజీ బిఎస్ ప్రసాద్ వాదిస్తూ, 2014 నాటికి ఉన్న మెడికల్ కాలేజీలకు ఆ నిబంధన అమలవుతోందని, దీని ప్రకారం ఏపీ విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారనీ, 2014 తర్వాత ఏర్పాటైన కాలేజీలకు ఆ నిబంధన వర్తించదని అందుకే జీవో 72 ద్వారా తెలంగాణ విద్యార్థులకు మేలు జరిగేలా ప్రభుత్వం చేసిందని వివరించారు. ప్రభుత్వ వివరణ నిమిత్తం విచారణ నాలుగు వారాలకు వాయిదా పడింది.

ఇజ్రాయిల్ న్యాయవ్యవస్థపై దాడికి యత్నాలు

- నెతన్యాహు ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ ప్రజల ఆందోళనలు

జెరూసలేం : న్యాయ వ్యవస్థపై ప్రభుత్వ దాడి ప్రయత్నాలను నిరసిస్తూ ఇజ్రాయిల్ వ్యాప్తంగా వేలాదిమంది ప్రజలు మంగళవారం ప్రదర్శనలు నిర్వహించారు. ప్రభుత్వం తన ప్రణాళిక ప్రకటించిన నేపథ్యంలో నెలల తరబడి కొనసాగుతున్న ఆందోళనల్లో భాగంగా మంగళవారం నాడు నిరసనలు పెద్ద ఎత్తున చోటు చేసుకున్నాయి. జెరూసలేం, హైఫా, టెల్ అవీవ్ నగరాలకు దారితీసే హైవేలను, ప్రధాన నగరాల్లోని జంక్షన్లను ఆందోళనకారులు దిగ్బంధించారు. సుప్రీం కోర్టు పర్యవేక్షక అధికారాలను పరిమితం చేసేందుకు తీసుకువచ్చిన బిల్లుకు నెతన్యాహు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో ఆందోళనలు తలెత్తాయి. అయితే విస్తృతంగా నిరసనలు తలెత్తినా న్యాయవ్యవస్థలో మార్పులు తీసుకు రావాలనే ప్రభుత్వం పట్టుదలగా వుంది. ఈ మార్పులు దేశాన్ని నిరంకుశ పాలన వైపునకు నెడుతున్నాయని వారు విమర్శిస్తున్నారు. జెరూసలేంకు దారి తీసే ప్రధాన రహదారిని దిగ్బంధించిన ఆందోళనకారులపై పోలీసులు జల ఫిరంగులు ప్రయోగించారు. మరో రహదారిని దిగ్బంధించిన వారిని పలువురిని అధికారులు అరెస్టు చేశారు. హైఫాలో ప్రధాన రహదారిని కూడా ప్రదర్శకులు దిగ్బంధించారు. దీంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఇందుకు సంబంధించి 42మందిని అరెస్టు చేశారు.

జర్నలిస్టులకు త్వరితగతిన ఇండ్లస్థలాలివ్వాలి

- త్వరలో సెమినార్: టీడబ్ల్యూజేఎఫ్



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఆఫీసు బేరర్ల సమావేశం తీర్మానించింది. సుప్రీంకోర్టు తీర్పును బాధ్యతగా అమలుచేయాలని సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ విషయమై ఫెడరేషన్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టులు, సంఘాలు, సొసైటీలతో ఈనెలాఖరులోగా సెమినార్‌ను నిర్వహిస్తామని తెలియజేసింది. ఆ సంఘం సీనియర్ ఉపాధ్యక్షులు టి. కృష్ణ అధ్యక్షతన సమావేశంలో ఫెడరేషన్ గత కార్యకలాపాల నివేదికను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య సమర్పించారు. ఈసందర్భంగా ఇండ్లస్థలాల విషయమై ఆఫీసు బేరర్లు సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వంతో సంప్రదింపులు కొనసాగించాలని నిర్ణయించారు. ఇండ్ల స్థలాలపై త్వరలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యక్షులు పి.రాంచందర్, పి.ఆనందం, వి.జగన్, కార్యదరుశలు ఇ. చంద్రశేఖర్, గండ్ర నవీన్, సలీమ, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏ జేఏసీతో మంత్రి కేటీఆర్ చర్చలు

- సానుకూలంగా స్పందించిన మంత్రుల సబ్ కమిటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వీఆర్ఏల జేఏసీతో మంత్రి కేటీఆర్ అధ్యక్షతన మంత్రుల సబ్ కమిటీ చర్చలు జరిపింది. సచివాలయంలోని సీఎస్ శాంతికుమారి ఛాంబర్‌లో మంత్రులు జగదీష్‌రెడ్డి, సత్యవతిరాథోడ్‌లతో కలిసి బుధవరం చర్చించారు. పేస్కేల్, వారసులకు ఉద్యోగాలు, అర్హులకు ప్రమోషన్‌లు కల్పించాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. వీఆర్ఏలను రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీరాజ్, పురపాలక, మిషన్‌భగీరథ వంటి శాఖల్లో సర్దుబాటు చేయాలని సర్కార్ నిర్ణయించింది. ఈ ప్రక్రియను అధికారులు వారం రోజులలో పూర్తి చేసి ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని సబ్ కమిటీ తెలిపింది. దీంతోపాటు ఉమ్మడి జిల్లాలవారీగా సర్దుబాటు చేయాలని సబ్ కమిటీ ప్రతిపాదించింది. వారసత్వ ఉద్యోగాల గురించి కూడా చర్చించారు. జేఏసీ డిమాండ్లకు సబ్‌కమిటీ సానుకూలంగా స్పందించింది. ఈ సమావేశంలో మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, సీఎం కార్యదర్శి స్మితాసబర్వాల్, రెవెన్యూ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్, సీసీఎల్ఏ కార్యదర్శి బి.గోపి మిషన్‌భగీరథ ఈఎన్‌సీ కృపాకర్‌రెడ్డి, వీఆర్ఏల జేఏసీ చైర్మెన్ రాజయ్య, కో-చైర్మెన్ రమేష్‌బహదూర్, సెక్రెటరీజనరల్ దాదేమియా, కో-కన్వీనర్లు మాధవ నాయుడు, ఎస్కే రఫీ, వంగూరు రాములు, వెంకటేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దేశీయ ప్రయాణాలకు ఎక్కువ సమయం, నగదు ఖర్చు: అకో యూగౌ ట్రావెల్ రిపోర్ట్

నవతెలంగాణ - హైదరాబాద్

అంతర్జాతీయ పర్యటనలు చేసేందుకు 31శాతం భారతీయులు 2023లో సిద్ధంగా ఉన్నారని మీకు తెలుసా? తదుపరి ప్రయాణ పోకడలు, అభిప్రాయాలను వెల్లడించేందుకు, మహమ్మారి తర్వాత ప్రయాణ ప్రవర్తనను అర్థం చేసుకునేందుకు భారతదేశపు టెక్-ఫస్ట్ ఇన్సూరెన్స్ కంపెనీ అకో, యూగా తో కలిసి తన తాజా పరిశోధన నివేదిక: అకో ట్రావెల్ ఇండెక్స్ 2023ను విడుదల చేసింది. ఈసందర్భంగా ఎంబెడెడ్ ఇన్సూరెన్స్ సీనియరు ఉపాధ్యక్షుడు బ్రిజేష్ ఉన్నితాన్ మాట్లాడుతూ... భారతీయులు 2023లో ఎలా ప్రయాణించాలనుకుంటున్నారు. గత రెండేళ్లలో వారి ప్రయాణ ప్రాధాన్యతలు ఎలా మారాయి, ఇప్పుడు ప్రయాణికుల ఆలోచనలు ఎలా ఉన్నాయి, సౌలభ్యం, సౌలభ్యాలకు సంబంధించి వారి ఆందోళన, చక్కని అనుభవాన్ని సొంతం చేసుకునేందుకు ఎక్కువ ఖర్చు చేసేందుకే సిద్ధంగా ఉన్నారనే అంశాలను సర్వే విశదీకరిస్తుందన్నారు. భారతీయ ప్రయాణికులు ప్రయాణ బీమా ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటూ, పాలసీ నుంచి ఏమి ఆశించాలో తెలుసుకోవడం చాలా గొప్ప విషయమన్నారు. ప్రయాణికులు ఇప్పుడు తమ శ్రేయస్సుపై జాగరూతః "ను కలిగి ఉన్నారన్నారు.

జులై 15, 16న అమేజాన్ ఇండియా 2023 ప్రైమ్ డే డీల్స్

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రైమ్ డే 2023తో ఆనందాన్ని కనుగొనడంలో ప్రైమ్ సభ్యులకు సహాయపడటానికి సంవత్సరంలో 2 రోజుల సంబరం నిర్వహించడానికి అమేజాన్ ఇండియా సిద్ధంగా ఉంది. షాపింగ్ జులై 15, ఉదయం 12:00 గంటలకు ఆరంభమై జులై 16, ఉదయం 11.59 వరకు కొనసాగుతుంది. హాయిగా కూర్చుని, ప్రశాంతంగా, అన్ని బ్లాక్ బస్టర్ వినోదాన్ని ఆనందించవచ్చు. రెండు రోజుల షాపింగ్ కార్యక్రమంతో తమ సంతృప్తి మేరకు షాపింగ్ చేయవచ్చు. ఎందుకంటే అమేజాన్ తన ప్రైమ్ సభ్యులు వివిధ శ్రేణుల్లో గొప్ప డీల్స్, ఆదాలు ఆనందించడానికి వీలు కల్పించింది. సభ్యులు స్మార్ట్ ఫోన్స్, వినియోగదారు ఎలక్ట్రానిక్స్, టీవీలు, ఉపకరణాలు, అమేజాన్ డివైజ్ లు, ఫ్యాషన్ అండ్ బ్యూటీ, హోమ్ అండ్ కిచెన్, ఫర్నిచర్, నిత్యావసరాలు, ఇంకా ఎన్నో వాటిని అర్హత గల వస్తువులపై ఉచితంగా ఒక రోజులో డెలివరీ పొందవచ్చు. ఈ ప్రైమ్ డేన కస్టమర్స్ భారతదేశంలో ఎన్నడూ లేనంత అతి ఫాస్టెస్ట్ స్పీడ్స్ ను ఆనందిస్తారు. భారతదేశంలోని 25 పట్టణాలు నుండి ఆర్డర్ చేసే ప్రైమ్ సభ్యులు అదే రోజు లేదా మరుసటి రోజు తమ ఆర్డర్స్ పై డెలివరీ పొందవచ్చు.

న్యూ ఇన్వెస్టిగేటర్ ట్రావెల్ అవార్డును అందుకున్న కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ పీహెచ్‌డీ స్కాలర్

నవతెలంగాణ - హైదరాబాద్

అత్యంత ప్రతిష్టాత్మకమైన న్యూ ఇన్వెస్టిగేటర్ ట్రావెల్ అవార్డును 2023 సంవత్సరానికిగానూ తమ యూనివర్సి టీలోని బయోటెక్నాలజీ డిపార్ట్‌మెంట్‌లో పీహెచ్‌డీ స్కాలర్ అయిన లక్ష్మీ సౌమ్య ఈమని అందుకోవడానికి ఎంపికయ్యారని కెఎల్ డీమ్డ్ టుబి యూనివర్శిటీ వెల్లడించింది. కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శి టీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ జగన్నాథరావు మార్గదర్శకత్వంలో ఆమె చేసిన అసాధారణ పరిశోధనలకు గుర్తింపుగా ఈ అవార్డు నిలుస్తుంది. యుఎస్ఏలో ఉన్న ఎన్విరాన్‌మెంటల్ మ్యూటాజెనిసిస్ అండ్ జెనోమిక్స్ సొసైటీ (ఈఎంజీఎస్) యొక్క అవార్డులు & ఆనర్స్ కమిటీ ఆమెను ఈ గౌరవానికి ఎంపిక చేసింది. 2023 సెప్టెంబరులో చికాగోలో జరుప నున్న అవార్డు వేడుకలో లక్ష్మి తన విప్లవాత్మక పరిశోధనలను ప్రద ర్శించే అవకాశం ఉంది. కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. పార్థసారధి వర్మ మాట్లాడుతూ లక్ష్మి మేధో నైపుణ్యం, విశాల దృక్పథం కలిగిన విధానంతో మెదడులోని సంక్లిష్టతల ను వెల్లడించటం లో ఆమె ప్రతిభను ప్రశంసించారు. ఆయన మాట్లాడు తూ ప్రపంచానికి అద్భుత మైన ఆవిష్కరణలను తీసుకురాగల మల్టీడిసిప్లి నరీ బ్రెయిన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని విశ్వవిద్యాల యం యోచి స్తోందని వెల్లడించారు. 2023 సంవత్సరాని కిగానూ న్యూ ఇన్వెస్టిగేటర్ ట్రావెల్ అవార్డ్‌తో లక్ష్మికి లభించిన గుర్తింపు, న్యూరోసైన్స్ రంగంలో ఆమె అందించిన అశేషమైన తోడ్పాటు మరియు మెదడు సమస్యలను అర్థం చేసుకోవడంలో ఆమె చూపిన అంకితభా వాన్ని వెల్లడిస్తుంది. కెఎల్ డీమ్డ్ టుబి యూనివర్శిటీ ఆమెను ఈ అద్భుతమైన విజయానికి అభినం దిస్తుంది మరియు మానవ మెదడు గురించి మన జ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో ఆమె నిరంతర ఆవిష్కరణల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

కనీసం పది గంటల కరెంట్ ఇస్తున్నట్టు నిరూపిస్తారా?

కేటీఆర్‌కు ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సవాల్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



రాష్ట్రంలో పది గంటల కరెంట్ ఇస్తున్నట్టు మంత్రి కేటీఆర్ నిరూపిస్తే, సబ్ స్టేషన్లోనే రాజీనామా చేస్తానంటూ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సవాల్ విసిరారు. సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్...ఇలా ఎక్కడి సబ్‌స్టేషన్‌కైనా వెళదాం...వస్తారా? అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. 24 గంటలు కరెంట్ ఇస్తున్నట్టు చూపిస్తే జీవితాంతం బీఆర్ఎస్‌కు సేవ చేస్తాననీ, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేస్తామని పేర్కొన్నారు. ఒక్కో ఎమ్మెల్యే వెయ్యి కోట్లు తిని అది అరగక ధర్నాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కనీసం ఆరు గంటలపాటు నాణ్యమైన కరెంటైనా ఇస్తున్నారో, లేదో చూపించాలని కోరారు.

రైతు డిక్లరేషన్‌లో చెప్పిందే అమలు చేస్తాం : ఏఐసీసీ ఇంచార్జి మాణిక్‌రావు థాక్రే ట్వీట్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఏమి చెప్పిందో అదే అమలు చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు థాక్రే ట్వీట్ చేశారు. తమ పార్టీ వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తుందని తెలిపారు.

రేవంత్ వ్యాఖ్యలను తప్పుదోవ పట్టిస్తున్నారు :సునీతారావు

ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీతారావు విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ ముందు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు కుమ్మక్కై రాహుల్‌గాంధీపై కుట్ర చేస్తూ సత్యాగ్రహాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు.